# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

తెలుగు దినపత్రిక

ASN NEWS

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి   తెలంగాణ - రంగారెడ్డి   సంపుటి : 01   సంచిక : 211   ఆదివారం , ఆగస్టు 30, 2026 ,   పేజీలు - 12   వెల : 1 /-


## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే
# ఆందోళన

**- తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ**



**న్యూఢిల్లీ,ఆగస్టు29 :** నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో మిగతా2లో...



## 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**- సర్క్యులర్ విడుదల చేసిన కార్యదర్శి**

**హైదరాబాద్,ఆగస్టు29 :** తెలంగాణ శాసనసభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్క్యులర్ జారీ చేశారు. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయని పేర్కొంటూ అసెంబ్లీ అధికారులు శాసనసభ సభ్యులతో పాటు శాసన మండలి సభ్యులకు కూడా సమాచారాన్ని అందిస్తూ సర్క్యులర్‌ను పంపించారు. తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్‌లోనే నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మిగతా2లో...

## తెలంగాణ చెరువుల పునరుద్ధరణ
# అత్యావశ్యకం

- చిన్ననీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి రైతు కమిషన్ నివేదిక



**హైదరాబాద్,ఆగస్టు29 :** తెలంగాణలో చెరువుల పరిరక్షణ, చిన్న నీటిపారుదల వ్యవస్థ బలోపేతం దిశగా వ్యవసా య, రైతు సంక్షేమ కమిషన్ కీలక సూచనలు చేసింది. చిన్న నీటిపారుదల వ్యవస్థను ప్రత్యేకం గా పునరుద్ధరించడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను సమన్వయం చేస్తూ కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థను తీసుకురావాలని సిఫారసు చేసింది. చిన్న నీటిపారుదలపై రూపొందించిన నివేదికను కమిషన్ ప్రతినిధి బృందం శనివారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించింది. ఈ సంద ర్భంగా రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గంగాధర్, ఎం. భవానీరెడ్డి పాల్గొన్నారు. మిగతా2లో...

## ప్రధాని మరోమారు
# విదేశీ పర్యటన

**ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌లలో పర్యటించనున్న మోడీ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 29 :** ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధం అయ్యారు. రెండు దేశాల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మిగతా2లో...

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

- పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం
- గ్రామాల్లో సమస్యలపై నేరుగా తెలుసుకున్న మంత్రి
- అక్కడిక్కడే పలువురు అధికారులకు ఆదేశాలు






# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

**కేబినేట్ పునర్వ్యవస్థీకరణతో కొత్తదనం తేవాలి**

**మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఆగస్టు29 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. మిగతా2లో...

## భవిష్యత్ పోరాటాలపై
# బిజెపి కసరత్తు

- 22ఎ భూములపై త్వరలోనే కార్యాచరణ
- పార్టీ నేతలతో బిజెపి చీఫ్ రామ్ సమీక్ష




## గోల్ఫ్ టూరిజం హబ్‌గా
# తెలంగాణ

- బ్యాండ్ అంబాసిడర్‌గా కపిల్ దేవ్
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి




**హైదరాబాద్,ఆగస్టు29 :** పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించు కుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. శామీర్‌పేట సమీపంలోని జవ హర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జా తీయ పర్యాటక, క్రీడా రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్రీడలు, పర్యాటక రంగాలు రెండింటినీ మిళితం చేస్తూ తెలంగాణను 'గోల్ఫ్ టూరిజం హబ్'గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్ర పర్యాటక , మిగతా2లో...

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

**వడ్డీలకే సంపాదన అంతా ఖర్చు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి**



**సూర్యాపేట,ఆగస్టు29 :** ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగడంలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రం అంటూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తాము ఎంతో యాతన పడుతు న్నామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతన కల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. మిగతా2లో...



## ౯౨.౮౬ లక్షల ఓట్ల తొలగింపుపై
# సమగ్ర పరిశీలన

- సర్ ప్రక్రియ గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి సిఎం రేవంత్ రెడ్డి లేఖ

**హైదరాబాద్,ఆగస్టు29 :** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన మిగతా2లో...

ఆదివారం , ఆగస్టు 30 , 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో ద్వైపాక్షిక పర్యటన చేయనున్నారు. తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి ఇది నాలుగో పర్యటన కానుంది. ఈ పర్యటనలో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారంపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి. భారత్ 'విక్షిత్ భారత్ 2047' అభివృద్ధి దార్శనికతతో పాటు ఉజ్బెకిస్తాన్ 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి ప్రణాళికలపై కూడా ఇరు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి జరగనుంది. భవిష్యత్‌లో ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించనున్నారు. తాష్కెంట్‌లో ప్రధాని మోదీ పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించడంతో పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించనున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్ కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా 26వ షాం ఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. 25వ వార్షికో త్సవం సందర్భంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగను ంది. 2017 నుంచి భారత్ అక్షలో పూర్తి సభ్యదేశ ంగా కొనసాగుతోంది. సమావేశంలో భద్రత, అనుసం ధానం, ప్రాంతీయ సహకారం, అభివృద్ధి అవకాశాలపై భారత ప్రాధాన్యతలను ప్రధాని మోదీ ప్రస్తావించ నున్నారు. సభ్యదేశాల నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అలాగే కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరిగే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. మధ్య ఆసియా సాంస్కృతిక వారస త్వానికి ప్రతీకగా నిలిచే ఈ క్రీడలు ప్రాంతీయ సాంస్కృ తిక సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

# భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు

**హైదరాబాద్,ఆగస్టు29:** తెలంగా ణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహి ంచిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22-ఏలో చేర్చిన భూమి సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయ నున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలా లపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసె ంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

# 22.86 లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అభ్యంతరాలు,క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని కోరారు. ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. పక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో దాదాపు 130 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ గోల్ఫ్ కోర్సును నిర్మించనున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులను, పర్యాటకులను ఆకట్టుకునేలా దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయనున్నారు. దీంతోపాటు, ప్రకృతి అందాలకు నిలయమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సును అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ రెండింటిని నిర్మించి, పర్యాటకులకు ఉన్నత స్థాయి వసతులను కల్పించనున్నారు. భారీ ప్రాజెక్టులతో పాటు తెలంగాణ పర్యాటక , క్రీడారంగాలను ప్రపంచస్థాయిలో ప్రచారం చేసేందుకు ప్రముఖ భారతీయ క్రికెట్ దిగ్గజం, గోల్ఫ్ క్రీడాభిమాని కపిల్ దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయనకున్న ప్రపంచవ్యాప్త గుర్తింపు ద్వారా విదేశీ పర్యాటకులను, పెట్టుబడిదారులను తెలంగాణ వైపు ఆకర్షించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి కేవలం పర్యాటక ఆదాయం మాత్రమే కాకుండా, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విదేశీ పర్యాటకుల రాకతో హోటల్, రవాణా రంగాలకు కూడా మహర్దశ పడుతుంది. ప్రకృతి సౌందర్యం, ఆధునిక క్రీడా వసతుల మేళవింపుతో తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

**సిద్దిపేట,ఆగస్టు29** పల్లె పల్లెకు పొన్నం అన్న,పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దండేపల్లికి నూతన గ్రామ పంచాయతీ భవనం, వీఓ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు, పలు ప్రధాన రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న కాలువ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, నీటి సంరక్షణకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. ÷-రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు యువత క్రీడల వైపు దృష్టి సారించేలా క్రీడా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దండేపల్లిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నాం.సమస్యలను స్వయంగా విని, అధికారులతో అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యం. దండేపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఇకపోతే సూరారం గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత.. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో 'ప్లలె ప్లలెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసు కోవడం జరిగింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికా రులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ప్రజా పాలనలో సూరారం గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు, 475 పెన్షన్లు, 665 కుటుం బాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 158 కొత్త రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కళ్యాణలక్ష్మి తదితర సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరడం జరిగింది. సూరారం ప్రజల విజ్ఞప్తి మేరకు హుజురాబాద్-హనుమకొండ మధ్య సూరారం మీదుగా ఆర్టీసీ బస్సు నడిపించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. సూరారం-పోలాడ్ పల్లి మధ్య బ్రిడ్జి, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఇప్పటికే సుమారు రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తాం. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాల పరి రక్షణకు సహకరించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు 1,200 స్టీల్ బ్యాంక్ కిట్లు అందించడం జరిగింది. యువత క్రీడల వైపు దృష్టి సారించేలా సూరారం గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా పక్రియ కొనసాగుతోంది. ఎలాంటి పైరవీలు అవ సరం లేదని స్పష్టం చేయడం జరిగింది. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబి తా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.

# నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షి తంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

# 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి ఈ చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలను లోతుగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారనున్నాయి.

# తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ రంగ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపా ధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొందించాలని సూచించింది. చెరువుల పూర్తి నీటి నిల్వ మట్టం సరిహద్దులను తక్షణమే గుర్తించి, ఆక్రమణలను తొలగించి శాశ్వతంగా పరిరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, చిన్న చెరువులు, ఇతర చిన్న నీటి వనరులను పెద్ద నీటిపారుదల వ్యవస్థలతో అనుసంధానించే విధానాన్ని రూపొందించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా గత రెండేళ్లలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. కమిషన్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిపై మరింత దృష్టి పెట్టాలని, ఉద్యానవన పంటల సాగును పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుపైనా కమిషన్ ప్రత్యేకంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. చెరువుల పునరుద్ధరణతో పాటు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే అంశాలపై కూడా కమిషన్ మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు.

# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్దిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

- గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా కార్యక్రమాలు..
- పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు29 :** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, క్రీడా శాఖ అధికారులు, హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి మంత్రి వాకిటి శ్రీహరి, ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, అధికారులు, క్రీడాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ హాకీ లీగల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. భారతీయ క్రీడాస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. ధ్యాన్‌చంద్ తన అద్భుతమైన ఆటతీరు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితం ప్రతి క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆటలపై మక్కువ, ఏకాగ్రత, క్రమశిక్షణ ఉంటే విజయాన్ని సాధించవచ్చని మంత్రి అన్నారు. ప్రస్తుత తరం యువత సోషల్ మీడియా రీల్స్‌పై కాకుండా తమ భవిష్యత్తు కోసం క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రీల్స్ కోసం కాకుండా.. రియల్ లైఫ్ కోసం ఆటలు ఆడండని మంత్రి యువ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో? తెలంగాణను క్రీడారంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతులు, శిక్షణ, ప్రోత్సాహం అందిస్తూ తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

## దేవరకొండ గిరిజన కళాశాలలో తెలుగు వెలుగులు
# ఘనంగా భాషా దినోత్సవం



- తెలుగు భాషా వైభవాన్ని చాటిన గిరిజన విద్యార్థినులు
- గిడుగు జయంతి వేడుకల్లో మార్మోగిన తెలుగు పాటలు, స్కిట్లు

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య:** తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల, దేవరకొండలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యావహారిక తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ మాట్లాడుతూ, తెలుగు భాష గొప్పతనం, దాని ప్రాధాన్యత గురించి విద్యార్థినులకు వివరించారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థినులు తెలుగు భాష గొప్పతనాన్ని చాటుతూ ఆకట్టుకునే పాటలు, స్కిట్లతో అలరించారు. కార్యక్రమాన్ని తెలుగు అధ్యాపకులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.


## దొంతాన్‌పల్లిలో ఎస్ఐఆర్-2026 నోటీసులపై విచారణ



- పోలింగ్ కేంద్రం 104లో నోటీసులను పరిశీలించిన తహసీల్దార్ ఎం. సురేందర్

**భవిష్యత్ ప్రజాపాలన - ఆగస్టు 29, చేవెళ్ల నియోజకవర్గం :** ఎస్ఐఆర్–2026 ముసాయిదా ఓటర్ల జాబితా అనంతర ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసుల పరిష్కారానికి దొంతాన్‌పల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం నంబర్ 104 వద్ద శంకర్‌పల్లి మండల తహసీల్దార్ ఎం. సురేందర్ విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోటీసులకు సంబంధించిన వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను చేపట్టారు. ఎస్ఐఆర్–2026 అనంతర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రక్రియలో జారీ చేసిన నోటీసులను నిర్ణీత విధానంలో సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

# జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీని అద్భుతంగా తీర్చిదిద్దుతాము -శీనయ్య



**హైదరాబాద్, ఆగస్టు 29(భవిష్యత్ ప్రజాపాలన):** జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ కి జరగబోయే ఎన్నికలలో గెలిపిస్తే అద్భుతమైన అభివృద్ధి చేసి చూపిస్తానంటూ జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ కి జరగబోయే ఎన్నికలలో అధ్యక్ష పదవికి పోటీ చేసే శీనయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొట్లూరి శ్రీనివాస్, నడిమిపల్లి దుర్గా ప్రవంతి లతో కలిసి మాట్లాడారు. ఎన్నికలు అనగానే చిల్లర రాజకీయాలు చేసి తనపై అవాక్కులు చివాకులు పేలే వ్యక్తులందరూ ఇకనైనా ఇలాంటి చిల్లర వేషాలు ఇలాంటి చిల్లర వేషాలు మానుకోవాలని హితవు పలికారు. తన జీవితంలో ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఇప్పటివరకు తను నీతితో ఉన్నానని,తమ పానల్ గెలిచాక జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీలో ఇప్పటివరకు జరిగిన అక్రమాలన్నీ వెలికి తీస్తామని అన్నారు. ఇప్పటివరకు అక్రమార్కులు జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ బైలాస్ అన్ని తమకు అనుకూలంగా ఉండే విధంగా రూపొందించుకున్నారని వాటి నన్నింటిని పారదర్శకంగా ఉండే విధంగా అందరి అనుమతితో మార్చి భారతదేశంలోనే జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీని, క్లబ్‌ను నెంబర్ వన్ క్లబ్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు.

## పేపర్ కప్పులో వేడి టీ, కాఫీ తాగుతున్నారా?
## ఈ ప్రమాదం గురించి తప్పక తెలుసుకోండి!



సింగిల్ యూజ్ పేపర్ కప్పుల్లో కాఫీ, టీలాంటి వేడి ద్రవాలు పోసినప్పుడు లక్షలాది మైక్రోప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయని ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ క్వీన్స్‌లాండ్ అధ్యయనం వెల్లడించింది.

**బ్రిస్బేన్:** సింగిల్ యూజ్ పేపర్ కప్పుల్లో కాఫీ, టీలాంటి వేడి ద్రవాలు పోసినప్పుడు లక్షలాది మైక్రోప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయని ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ క్వీన్స్‌లాండ్ అధ్యయనం వెల్లడించింది. విశ్వవిద్యాలయానికి చెందిన 'క్వీన్స్‌లాండ్ అలయన్స్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ సైన్సెస్' బృందం శిలాజ ఆధారిత పాలిథిన్(పీఈ) పూత పూసిన కప్పులు, అలాగే పాలీలాక్టిక్ యాసిడ్(పీఎల్ఏ) పూత పూసిన కప్పులపై అధ్యయనం చేసింది. వంట పాత్రలను ఎంచుకోవడం.

# వడ్డేమాన్‌లో శ్రీ శనేశ్వర స్వామికి
## భక్తి శ్రద్ధలతో తిలతైల అభిషేక పూజలు...





- పరమశివునికి రుద్రాభిషేకాలు...

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** శ్రీ పరాభవ నామ సంవత్సరం శ్రావణ మాసం క్రిష్ణ పక్షం పాడ్యమి శనివారం పూర్వ భద్ర, ఉత్తర భద్ర నక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగాయి.శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## బెదిరింపులతో డబ్బులు వసూలు..
# రౌడీషీటర్‌కు పోలీసుల చెక్



- బాధితులను చంపుతానంటూ భయపెట్టిన మహమ్మద్ మునీర్ పాషా ఖురేషీ అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

**శంకర్‌పల్లి, ఆగస్టు 29, చేవెళ్ల నియోజకవర్గం:** ప్రజలను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న రౌడీషీటర్ మహమ్మద్ మునీర్ పాషా ఖురేషీని శంకర్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. మహాలింగాపురం గ్రామంలో పెద్దమనిషిగా వ్యవహరిస్తున్న ఖురేషీ, సుమారు రెండేళ్ల క్రితం భార్యాభర్తల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరిస్తానంటూ బాధితుల నుంచి పలు దఫాలుగా రూ.50 వేల నగదు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానంటూ బాధితులను బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదైనప్పటి నుంచి పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్న ఖురేషీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం శంకర్‌పల్లిలో అతడిని గుర్తించి అరెస్టు చేశారు. మహబూబ్ సాబ్ కుమారుడైన మహమ్మద్ మునీర్ పాషా ఖురేషీ వయస్సు 44 సంవత్సరాలు. మహాలింగాపురం గ్రామానికి చెందిన అతను ప్రస్తుతం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్.ఎం. కాలనీలో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఖురేషీ వల్ల ఎవరైనా బాధితులై ఉంటే భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. బాధితుల ఫిర్యాదులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 22a బాధితులకు ధైర్యం చెప్పిన
## మాజీ ఎమ్మెల్యే, శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు




**భవిష్యత్ ప్రజా పాలన ప్రతినిధి, శేరిలింగంపల్లి:** సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు (నియోజకవర్గం )లోని జిఎంఆర్ గార్డెన్‌లో 22a నిషేధిత భూముల బాధితుల కు ధైర్యం చెప్పి, వారి తరపున తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీసే సమావేశం శనివారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీలు, చైర్మన్లు, వివిధ హోదాల నాయకుల, కార్యకర్తల మధ్య జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ 22ఎ బాధితులకు న్యాయం చేయాలని, అధికారులు సమస్యను పరిష్కరించి వారం రోజుల్లో న్యాయం చేయకపోతే సంగారెడ్డి కలెక్టరేట్ ముందు న్యాయం చేసేంతవరకు వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వానికి మీడియా ద్వారా తెలిపారు.



# హాకీ మాంత్రికుడికి ఘన నివాళి
# దేవరకొండలో క్రీడా సందడి



- చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి - గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య:** దేవరకొండలోని తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. హరిప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి, ఆత్మవిశ్వాసం పెంపొందడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థిని చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రీడా విద్యార్థినులు తమ క్రీడా అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మహేశ్వరి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన యువ శౌర్య సేన





- క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం.. యువత ప్రతిరోజూ ఆటలకు సమయం కేటాయించాలి: రవీందర్ లంటు యాదవ్

**భవిష్యత్ ప్రజాపాలన- ఆగస్టు 29, చేవెళ్ల నియోజకవర్గం :** విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని శంకర్‌పల్లి మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో యువ శౌర్య సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ లంటు యాదవ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. క్రీడలతో కండరాలు, ఎముకలు బలపడటంతో పాటు శరీర బరువు నియంత్రణలో ఉంటుందని, రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు మానసిక ఆందోళన తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. నిరంతర సాధనతోనే క్రీడల్లో రాణించగలమని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీసం ఒక గంట ఆటలకు కేటాయించాలని సూచించారు. క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన, నియమాలను గౌరవించే తత్వం అలవడుతుందని అన్నారు. ఇతరులతో కలిసి పనిచేసే సామర్థ్యం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరగడంతో పాటు గెలుపోటములను సమానంగా స్వీకరించే ధైర్యం కూడా క్రీడల ద్వారా పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువ శౌర్య సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు శాఖల సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు




- శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ముందస్తు సమన్వయ సమావేశం

**శేరిలింగంపల్లి:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఉన్నతస్థాయి ముందస్తు సమన్వయ సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోలీసు, ట్రాఫిక్, హైడ్రా, నీటిపారుదల, విద్యుత్, రహదారులు, జలమండలి, జీహెచ్ఎంసీ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ్ అమిత్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు.

**పటిష్ఠ భద్రతా చర్యలు:**
ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టనుంది. నిమజ్జన ఊరేగింపుల మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాల ప్రణాళికను సిద్ధం చేయాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు.

**నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు:**
హైడ్రా, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా నిమజ్జన చెరువుల వద్ద ఏర్పాట్లు చేపట్టనున్నాయి. భక్తులకు ఇబ్బందులు లేకుండా క్రేన్లు, విద్యుత్ దీపాల ఏర్పాటు చేయడంతో పాటు చెరువుల పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోనున్నారు.

**ఊరేగింపు మార్గాల్లో రోడ్ల మరమ్మతులు:**
గణేష్ విగ్రహాల ఊరేగింపులు సాగే ప్రధాన రహదారుల్లో గుంతలను వెంటనే పూడ్చాలని, అవసరమైన ప్రాంతాల్లో రహదారుల మరమ్మతులు చేపట్టాలని జీహెచ్ఎంసీ, రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు.

**విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు:**
నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం రోజున నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. అవసరమైన చోట అదనపు సిబ్బంది, ప్రత్యేక విద్యుత్ పరికరాలను అందుబాటులో ఉంచడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని సూచించారు.

**తాగునీరు, పారిశుద్ధ్యంపై దృష్టి:**
ఉత్సవ ప్రాంతాలు, నిమజ్జన ఘాట్ల వద్ద నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా జలమండలి అధికారులు చర్యలు చేపట్టనున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం చెత్తను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఉత్సవ కమిటీలకు అధికారులు సూచించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ తెలిపారు. సమావేశంలో శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్ల ఉప కమిషనర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రెయిన్‌బో విస్తా ఎస్‌టీపీ ప్లాంట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

- **దుర్వాసన, భారీ శబ్దాలపై అధికారులకు ఆదేశాలు.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచన**





**భవిష్యత్ ప్రజాపాలన, రిపోర్టర్: శివయ్య, కూకట్‌పల్లి, ఆగస్టు 29:** కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీనగర్‌లో ఉన్న రెయిన్‌బో విస్తా ఎస్‌టీపీ ప్లాంట్‌ను శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఎస్‌టీపీ ప్లాంట్ నుంచి వెలువడుతున్న దుర్వాసనతో పాటు ప్లాంట్ నిర్వహణ సమయంలో వస్తున్న భారీ శబ్దాల కారణంగా చుట్టుపక్కల నివాస ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఎమ్మెల్యే స్వయంగా అధికారులతో కలిసి ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా దుర్వాసన, శబ్ద కాలుష్యం కారణంగా వృద్ధులు, చిన్నారులు, మహిళలు, స్థానిక నివాసితులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా జీవించే హక్కును దృష్టిలో ఉంచుకుని ఎస్‌టీపీ ప్లాంట్ నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**ఇతర ప్రాంతాల్లో సమస్య లేదు.. ఇక్కడే ఎందుకు వస్తుందో పరిశీలించాలి**

ఫతేనగర్, కేపీహెచ్‌బీ తదితర ప్రాంతాల్లో నిర్మించిన ఎస్‌టీపీ ప్లాంట్ల వద్ద ఇలాంటి సమస్యలు పెద్దగా లేవని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మరి రెయిన్‌బో విస్తా వద్ద ఉన్న ఎస్‌టీపీ ప్లాంట్ నుంచే దుర్వాసన, భారీ శబ్దాలు ఎందుకు వస్తున్నాయో సాంకేతికంగా, పూర్తిస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్ నిర్వహణలో ఏమైనా లోపాలు ఉన్నాయా, యంత్రాల పనితీరులో సమస్య ఉందా, వ్యర్థాల శుద్ధి ప్రక్రియలో ఏమైనా లోపాలు చోటుచేసుకుంటున్నాయా అనే అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.


**సమస్య పరిష్కరించకపోతే తగిన చర్యలు**


ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని వీలైనంత త్వరగా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ప్లాంట్ నిర్వహణ కొనసాగితే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. ఎస్‌టీపీ ప్లాంట్ వల్ల పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రశాంతమైన జీవనానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థానికంగా ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ వెంకటేష్, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి దేవాలయం

- **ఉడిపి పాలిమర్ పీఠాధిపతులచే రాఘవేంద్ర స్వామి ఆరాధన....**







**శ్రావణమాసం శ్రావణ శనివారం గద్వాల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడినది. ఆంజనేయ స్వామి వారికి బ్రహ్మ ముహూర్తంలో మధు అభిషేకం, పంచామృతం,సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు, పుష్పార్చన,ఆకు పూజలు, తులసి పత్రాలతో నైవేద్య విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్యా చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. మంత్రాలయ గురుమఠం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఉడిపి పాలిమార్ పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాధీశతీర్థ శ్రీపాదుల వారు, శ్రీ 1008 శ్రీ విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు ఉడిపి వేద పండిత అర్చక బృందంచే శాస్త్రోక్తంగా గురు రాఘవేంద్ర స్వామి ఆరాధన అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. నిత్య హోమాల్లో భాగంగా భక్తులచే పవమాన హోమం, నవగ్రహ హోమం వేదయుక్తంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయ స్వామి వారికి కర్ణాటకలోని రైచూర్, ఆంధ్ర, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోనీ వివిధ ప్రాంతాల నుండి భక్తులు దాసంగలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పణ ముడుపులు చెల్లించారు. పీఠాధిపతులు భాగవతం, రామాయణ ప్రవచనాలు చేశారు. ఆలయ ఆవరణలో అర్చకులచే భక్తుల వాహనాలకు వాహన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద చింతరేవుల ఆంజనేయ అన్న ప్రసాద ట్రస్ట్ వారిచే భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆద్య వామనాచారి, ఆధ్యా కిష్టాచారి, ఆద్య మద్వాచారి, దేవాలయ కార్యనిర్వణాధికారి రాజేశ్వర శర్మ,ఆలయ సిబ్బంది,వివిధ ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

- **షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు**
- **సోమశిలలో మరో ప్రపంచస్థాయి కోర్సు.. పీపీపీ విధానంలో అభివృద్ధి**
- **పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించుకుంటాం: మంత్రి జూపల్లి**



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29:** తెలంగాణను ప్రపంచస్థాయి గోల్ఫ్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందులో భాగంగా షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు.

**సోమశిలలో మరో ప్రపంచస్థాయి కోర్సు**

కృష్ణానది తీరంలో, నల్లమల అడవులు, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పర్యాటక క్లస్టర్ సోమశిలలో మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సోమశిలను ప్రత్యేక గోల్ఫ్ టూరిజం గమ్యస్థానంగా అభివృద్ధి చేయడంతో తెలంగాణను గోల్ఫ్ టూరిజం హబ్‌గా మరింత బలోపేతం చేయవచ్చన్నారు. గోల్ఫ్ టూరిజం మౌలిక వసతుల అభివృద్ధిలో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని అనుసరించ నున్నట్లు తెలిపారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ సందర్భంగా శనివారం గోల్కొండలోని హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. డీపీ వరల్డ్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (డీపీ వరల్డ్ పీజీటీఐ), హైదరాబాద్ గోల్ఫ్అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ టోర్నీకి ఈవెంట్ పార్ట్నర్‌గా తెలంగాణ టూరిజం వ్యవహరిస్తోంది. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ కేవలం క్రీడా పోటీ మాత్రమే కాదని.. అంతర్జాతీయ గోల్ఫ్‌ను తెలంగాణ పర్యాటక, వారసత్వ సంపదతో అనుసంధానించే వేదిక అని జూపల్లి అన్నారు. గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ కోర్సులో ఈ టోర్నీ నిర్వహించడం రాష్ట్ర చరిత్ర, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం దక్కిందన్నారు. హైదరాబాద్ నగరానికే తెలంగాణ పర్యాటకం పరిమితం కాదని.. రాష్ట్రంలోని సరస్సులు, అడవులు, గోదావరి, కృష్ణా నదులు,రాజభవనాలు, కోటలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని చెప్పారు.

**కపిల్‌దేవ్ సేవలు వినియోగించుకుంటాం**

తెలంగాణలో పర్యాటకం, క్రీడల ప్రచారం కోసం కపిల్‌దేవ్ సేవలను వినియోగించు కోవాలని ప్రభుత్వం భావిస్తోందని జూపల్లి



తెలిపారు. ఆయన అనుభవం, అంతర్జాతీయ గుర్తింపును రాష్ట్ర పర్యాటక, క్రీడా రంగాల ప్రచారానికి ఉపయోగించుకుంటామని చెప్పారు. టోర్నీ నిర్వహణకు సహకరిస్తున్న డీపీ వరల్డ్ పీజీటీఐ, హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్, ఇతర భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణను ప్రపంచస్థాయి గోల్ఫ్ టూరిజం గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి సౌకర్యాల కల్పన కొనసాగిస్తామని చెప్పారు.

**తెలంగాణ టూరిజం సహకారం అభినందనీయం**

డీపీ వరల్డ్ పీజీటీఐ అధ్యక్షుడు కపిల్‌దేవ్ తెలంగాణ టూరిజం అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. ఈ టోర్నీ ద్వారా తెలంగాణ, హైదరాబాద్‌ను ప్రముఖ గోల్ఫ్ టూరిజం గమ్యస్థానాలుగా ప్రచారం చేయవచ్చన్నారు. హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ అందిస్తున్న వేదికకు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రపంచానికి హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ పరిచయం**

హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ కెప్టెన్ జస్విందర్ సింగ్ బిర్ది మాట్లాడుతూ.. 12వ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్‌కు ఆతిథ్య మివ్వడం ఆనందంగా ఉందన్నారు. ప్రముఖ గోల్ఫర్ల ఆటను హెచ్‌జీఏ సభ్యులు వీక్షించే అవకాశం లభిస్తుందని తెలిపారు. లైవ్ టెలికాస్ట్ ద్వారా హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం అవుతుందన్నారు.

**132 మంది గోల్ఫర్లు.. రూ.కోటి ప్రైజ్‌మనీ**

సెప్టెంబరు 1 నుంచి 4 వరకు జరిగే టోర్నీలో




132మంది గోల్ఫ్ క్రీడాకారులు పాల్గొననున్నారు. రూ.కోటి ప్రైజ్‌మనీ కోసం పోటీపడనున్నారు. భారత్‌తో పాటు విదేశాలకు చెందిన ప్రముఖ గోల్ఫర్లు పాల్గొంటున్నారు. టోర్నీకి అధికారిక ప్రపంచ గోల్ఫ్ ర్యాంకింగ్ పాయింట్లు లభించనున్నాయి. కార్యక్రమంలో డీపీ వరల్డ్ పీజీటీఐ సీఈఓ అమన్‌దీప్ జోల్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన అంతర్జాతీయ గోల్ఫర్ స్టెపాన్ డానెక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 2026 ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కారణంగా

- **తెలంగాణలో 2026 ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కారణంగా అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు తొలగిపోకూడదని, అలాగే అనర్హులైన ఓటరు ఎవరూ జాబితాలో చేరకూడదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కి ముఖ్యమంత్రి లేఖ రాశారు.**



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29. :** అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించే గడువును పొడిగించడంతో పాటు ఓటర్లకు తగిన సమయం, అవసరమైన సహాయం అందించేలా విధానపరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో కోరారు. 2026 జూన్ 10 నాటికి రాష్ట్రంలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వారిలో 73.39 లక్షల మందిని (21.7 శాతం) గైర్హాజరైన, నివాసం మారిన, మరణించిన, ఒకటికి మించి నమోదైన ఓటర్లుగా గుర్తించినట్లు ముఖ్యమంత్రి గారు ఈసీ గణాంకాలను ఉటంకించారు. ఈ వర్గంలో దాదాపు 62 శాతం మంది అంటే 45.19 లక్షల మందిని శాశ్వతంగా నివాసం మారిన వారిగా గుర్తించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. మరోవైపు డిజిటలైజ్ చేసిన 2.65 కోట్ల గణన పత్రాల్లో 60.50 లక్షల పత్రాల్లో లోపాలు ఉండగా, 32.36 లక్షల పత్రాలకు గత ఓటర్ల జాబితాతో అనుసంధానం చేయబడలేదని తెలిపారు. దీంతో సుమారు 92.86 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది రాష్ట్రంలోని దాదాపు మూడో వంతు ఓటర్లను ప్రభావితం చేసే అంశమని ఎన్నికల సంఘానికి వివరించారు. ప్రస్తుత సవరణ విధానంలో కొన్ని కీలకమైన లోపాలు ఉన్నాయని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు. గణన సిబ్బంది పరిశీలనకు వచ్చిన సమయంలో తాత్కాలికంగా ఇళ్లలో లేని వారిని, శాశ్వతంగా నివాసం మారిన వారిని ఒకే విధంగా పరిగణిస్తున్నారని తెలిపారు. నిజంగా నివాసం మారిన వారికి కొత్త ప్రాంతంలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 ద్వారా ఎలాంటి సహాయం అందించకుండానే పాత నివాసంలోని ఓటు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా నివాసం మారిన వారి పేర్లను తొలగించే ముందు అధికారిక నోటీసు ప్రక్రియను పాటించడం లేదని తెలిపారు. దీనివల్ల ఓటర్లు పోలింగ్ రోజున కేంద్రానికి వెళ్లే వరకు తమ ఓటు హక్కు తొలగిపోయిన విషయం తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లోనే రాష్ట్రంలోని మొత్తం గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, ఒకటికి మించి నమోదైన ఓటర్లలో 58.6 శాతం, పరిశీలన నోటీసుల్లో 41.9 శాతం కేంద్రీకృతమై ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు, వివాహాలు, తాత్కాలిక నివాస మార్పుల కారణంగా పట్టణ ప్రాంతాల్లో అనేక మంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున సవరణ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమీప భవిష్యత్తులో తెలంగాణలో ఎలాంటి ఎన్నికలు లేవని, అందువల్ల ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించేందుకు తగిన సమయం ఉందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉన్న అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువును మరో నాలుగు వారాలు పొడిగించి, నిర్ణయించిన తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అక్టోబర్ 19 నుంచి సవరించాలని కోరారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ముందుగానే విస్తృత ప్రచారం నిర్వహించి, కనీసం రెండుసార్లు గ్రామసభలు, వార్డు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి ముసాయిదా ఓటర్ల జాబితాలను బహిరంగంగా చదివి వినిపించాలని విజ్ఞప్తి చేశారు. నోటీసులు అందుకున్న రోజువారీ కూలీలు, వలస కార్మికులు, వయోవృద్ధులు తమ పత్రాలను సమర్పించేందుకు వారం రోజుల సమయం సరిపోదని, కనీసం మూడు నుంచి నాలుగు వారాల సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గ, పోలింగ్ కేంద్ర స్థాయిలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఓటర్లకు అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడంతో పాటు వాటిని పొందేందుకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 172 ప్రకారం జారీ చేసే కుటుంబ నమోదు ధ్రువపత్రాన్ని అంగీకరించకపోవడం వల్ల పట్టణ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. మండల స్థాయిలో సులభంగా లభించే ఇతర పత్రాలను కూడా అంగీకరించేలా ఆధారాల జాబితాను సవరించి విస్తరించాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రతి నియోజకవర్గంలో సగటున 78 వేలకుపైగా కేసులు ఉన్నందున కేవలం కొంతమంది ఓటర్ల నమోదు అధికారుల నియామకం సరిపోదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఓటర్ల నమోదు అధికారి స్థాయికి దిగువన అదనపు అధికారులను నియమించి, ముద్రిత నోటీసుల్లోనే నిర్దిష్ట తేదీలు, సమయాలను పేర్కొంటూ వికేంద్రీకృత విచారణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. సార్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అర్హత ఉన్న ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయ కేంద్రాల ఏర్పాటు, గ్రామసభల నిర్వహణతో పాటు పరిపాలనా, ఇతర అవసరమైన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు.

# రెండో రోజు కొనసాగిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లాటరీ

- **ఆన్ లైన్ లో ఎంపికైనవారి వివరాలు**
- **అభ్యంతరాలు ఫిర్యాదులకు అవకాశం**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్ట్ 29:** ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకం లాటరీ ప్రక్రియలో భాగంగా శనివారం నాడు 1920 ఇండ్లను కేటాయించారు. ఖైరతాబాద్ కూకట్ పల్లి, బహదూర్ పుర, అంబర్ పేట నియోజకవర్గాల్లో నిర్మించనున్న ఇండ్లకు సంబంధించిన లాటరీని స్థానికంగా ఆయా ప్రాంతాల్లోని వివిధ ఫంక్షన్ హాళ్లలో నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లోనూ అధికారులు, దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా లాటరీ కొనసాగింది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 16 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న ఇండ్ల కోసం డిమాండ్ సర్వే ద్వారా దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. ప్రాథమిక అర్హతల నిర్ధారణ అనంతరం అర్హులైన వారికి లాటరీ ప్రక్రియ ద్వారా ఇండ్ల కేటాయింపు జరిపారు. ఆగస్టు 28 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ లాటరీ ప్రక్రియను గౌరవనీయులైన రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు శుక్రవారం నాడు ప్రారంభించారు. అందులో భాగంగా రెండవ రోజు కూడా లాటరీ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ప్రక్రియలో మూడవ రోజు ఆగస్టు 30వ తేదీ ఆదివారం నాడు నాడు శేరిలింగం పల్లి, మలక్ పేట, మేడ్చల్ ఇబ్రహీం పట్నం, నియోజకవర్గాలకు చెందిన లాటరీ నిర్వహిస్తారు.

**ఆన్ లైన్‌లో వివరాలు-అభ్యంతరాల స్వీకరణ**

ఇందిరమ్మ ఇల్లు టవర్స్ కోసం లాటరీలో ఎంపికైన వారి వివరాలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచుతున్నామని హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ శ్రీ విపి గౌతమ్ తెలిపారు. లాటరీలో ఎంపికైన వారి వివరాలను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. దరఖాస్తు స్వీకరణ సమయంలో ఎటువంటి ధ్రువపత్రాలను తీసుకోనందున, దరఖాస్తుదారులు ఇచ్చిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో నిర్ధారించుకునేందుకు ఈ పరిశీలన చేపడుతున్నామని తెలిపారు. అంతేకాకుండా లాటరీలో ఎంపికైన వారి విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఫిర్యాదులు ఉంటే తెలియజేసే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. అర్హులైన వారికే ఇండ్ల కేటాయింపు జరగాలనే లక్ష్యంతో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో ఎటువంటి అపోహాలు అనుమానాలకు తావు లేదని స్పష్టం చేశారు.

# మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్నితెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పెనుగొండ రమేష్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలీం, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పన్నీరు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జి శంకరయ్యలు శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇమ్మడి దామోదర్, వీరమనేని రాజేశ్వరరావు పరామర్శించారు.

# తెలంగాణలో 2026 ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కారణంగా

**● తెలంగాణలో 2026 ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కారణంగా అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు తొలగిపోకూడదని, అలాగే అనర్హులైన ఓటరు ఎవరూ జాబితాలో చేరకూడదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కి ముఖ్యమంత్రి లేఖ రాశారు.**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29:** అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించే గడువును పొడిగించడంతో పాటు ఓటర్లకు తగిన సమయం, అవసరమైన సహాయం అందించేలా విధానపరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో కోరారు. 2026 జూన్ 10 నాటికి రాష్ట్రంలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వారిలో 73.39 లక్షల మందిని (21.7 శాతం) గైర్హాజరైన, నివాసం మారిన, మరణించిన, ఒకటికి మించి నమోదైన ఓటర్లుగా గుర్తించినట్లు ముఖ్యమంత్రి గారు ఈసీ గణాంకాలను ఉటంకించారు. ఈ వర్గంలో దాదాపు 62శాతం మంది అంటే 45.19 లక్షల మందిని శాశ్వతంగా నివాసం మారిన వారిగా గుర్తించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. మరోవైపు డిజిటలైజ్ చేసిన 2.65 కోట్ల గణన పత్రాల్లో 60.50 లక్షల పత్రాల్లో లోపాలు ఉండగా,32.36లక్షల పత్రాలకు గత ఓటర్ల జాబితాతో అనుసంధానం చేయబడలేదని తెలిపారు.దీంతో సుమారు 92.86 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది రాష్ట్రంలోని దాదాపు మూడో వంతు ఓటర్లను ప్రభావితం చేసే అంశమని ఎన్నికల సంఘానికి వివరించారు. ప్రస్తుత సవరణ విధానంలో కొన్ని కీలకమైన లోపాలు ఉన్నాయని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు. గణన సిబ్బంది పరిశీలనకు వచ్చిన సమయంలో తాత్కాలికంగా ఇళ్లలో లేని వారిని, శాశ్వతంగా నివాసం మారిన వారిని ఒకే విధంగా పరిగణిస్తున్నారని తెలిపారు. నిజంగా నివాసం మారిన వారికి కొత్త ప్రాంతంలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 ద్వారా ఎలాంటి సహాయం అందించకుండానే పాత నివాసంలోని ఓటు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా నివాసం మారిన వారి పేర్లను తొలగించే ముందు అధికారిక నోటీసు ప్రక్రియను పాటించడం లేదని తెలిపారు. దీనివల్ల ఓటర్లు పోలింగ్ రోజున కేంద్రానికి వెళ్లే వరకు తమ ఓటు హక్కు తొలగిపోయిన విషయం తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లోనే రాష్ట్రంలోని మొత్తం గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, ఒకటికి మించి నమోదైన ఓటర్లలో 58.6శాతం, పరిశీలన నోటీసుల్లో 41.9శాతం కేంద్రీకృతమై ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు, వివాహాలు, తాత్కాలిక నివాస మార్పుల కారణంగా పట్టణ ప్రాంతాల్లో అనేక మంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున సవరణ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమీప భవిష్యత్తులో తెలంగాణలో ఎలాంటి ఎన్నికలు లేవని, అందువల్ల ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించేందుకు తగిన సమయం ఉందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉన్న అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువును మరో నాలుగు వారాలు పొడిగించి, నిర్ణయించిన తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అక్టోబర్ 19 నుంచి సవరించాలని కోరారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ముందుగానే విస్తృత ప్రచారం నిర్వహించి, కనీసం రెండుసార్లు గ్రామసభలు, వార్డు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి ముసాయిదా ఓటర్ల జాబితాలను బహిరంగంగా చదివి వినిపించాలని విజ్ఞప్తి చేశారు. నోటీసులు అందుకున్న రోజువారీ కూలీలు,వలస కార్మికులు, వయోవృద్ధులు తమ పత్రాలను సమర్పించేందుకు వారం రోజుల సమయం సరిపోదని, కనీసం మూడు నుంచి నాలుగు వారాల సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గ, పోలింగ్ కేంద్ర స్థాయిలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఓటర్లకు అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడంతో పాటు వాటిని పొందేందుకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 172 ప్రకారం జారీ చేసే కుటుంబ నమోదు ధ్రువపత్రాన్ని అంగీకరించకపోవడం వల్ల పట్టణ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. మండల స్థాయిలో సులభంగా లభించే ఇతర పత్రాలను కూడా అంగీకరించేలా ఆధారాల జాబితాను సవరించి విస్తరించాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రతి నియోజకవర్గంలో సగటున 78వేలకుపైగా కేసులు ఉన్నందున కేవలం కొంతమంది ఓటర్ల నమోదు అధికారుల నియామకం సరిపోదని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. ఓటర్ల నమోదు అధికారి స్థాయికి దిగువన అదనపు అధికారులను నియమించి, ముద్రిత నోటీసుల్లోనే నిర్దిష్ట తేదీలు, సమయాలను పేర్కొంటూ వికేంద్రీకృత విచారణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. సార్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అర్హత ఉన్న ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయ కేంద్రాల ఏర్పాటు, గ్రామసభల నిర్వహణతో పాటు పరిపాలనా, ఇతర అవసరమైన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్



**● 29 లక్షల రూపాయలు వేయడంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనుల పర్యవేక్షణ ...**

**మాజీ కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,ఆగష్టు 29(భవిష్యత్ ప్రజపాలన):** బీరప్ప గడ్డ డివిజన్లోని ఏఆర్కే రెసిడెన్సి ఎదురుగా ఉన్న గల్లీలో శంకరయ్య కిరాణం (వరమ్మ ఇంటి) నుండి ముదిరాజ్ మరియు గౌడ్ స్మశాన వాటిక వైపు వంజరి నర్సింగ్ రావు ఇంటి వరకు సుమారు 29 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఎంఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్లో అభివృద్ధి పనులు నిరంతరంగా సాగుతున్నాయని డివిజన్ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంఎంసి కార్పొరేషన్ అధికారులకి ముఖ్యంగా జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. బీరప్ప గడ్డ డివిజన్‌ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులతో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో కంటే ఎక్కువ అభివృద్ధి చేసి నంబర్ 1 డివిజన్‌గా తీర్చిదిద్దే విధంగా పని చేసుకుంటూ ముందుకు సాగుతున్న మహిళ తెలుపుతూ, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు సేకరించి డివిజన్‌ని నెంబర్ 1 స్థాయికి తీసుకువచ్చామని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి బీరప్ప గడ్డ డివిజన్ ప్రజల



తరఫున కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరి నర్సింగ్ రావు, శ్రీనివాస్ యాదవ్, వంజరి బాలాజీ, తిరుపతి యాదవ్, వెంకట్ రెడ్డి,బంటి గౌడ్,ప్రవీణ్ రెడ్డి, వరమ్మ, శంకరయ్య,బస్తీ వాసులుమొదలగువారు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా

## సమగ్ర విత్తన చట్టం తీసుకొచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం



**● కేంద్రం చట్టం తీసుకొచ్చినా.. తీసుకురాకపోయినా రాష్ట్రంలో కొత్త విత్తన చట్టం పైముందుకు వెళ్లాలని అధికారులకు ఆదేశాలు**

**● డ్రాఫ్ట్ విత్తన చట్టం-2025పై మంత్రి తుమ్మల సమీక్ష**

**● రాష్ట్ర విత్తన బిల్లు డ్రాఫ్ట్ కమిటీ సూచనల ఆధారంగా ఇప్పటికే సమగ్ర చట్టం రూప కల్పన**

**● డ్రాఫ్ట్ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపాలి**

**● కేంద్రం ప్రతిపాదించిన కొత్త చట్టం అమలులో తీవ్ర జాప్యం.**

**● నకిలీ, నాసిరకం విత్తనాలతో నష్టపోయే రైతులకు పరిహారం అందేలా వచ్చే పంట కాలం నుండి చట్టబద్ధమైన వ్యవస్థ తీసుకొస్తాములి**

**● విత్తన ఉత్పత్తి రైతులకు న్యాయం, నాణ్యమైన విత్తనాల సరఫరాకు పటిష్టమైన నియంత్రణ వ్యవస్థ తెస్తాము**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29 :** తెలంగాణ రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు సమగ్ర విత్తన చట్టాన్ని తీసుకురావడంలో ఇక ఎలాంటి జాప్యం ఉండకూడదని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వచ్చే పంటకాలానికైనా రైతులకు మేలు జరిగేలా విత్తన చట్టాన్ని అమల్లోకి తెచ్చే తదుపరి చర్యలు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విత్తన చట్టం-2025పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో విత్తన ఉత్పత్తి, నాణ్యత, నియంత్రణ, విక్రయాలు, ధరల నియంత్రణతో పాటు విత్తన ఉత్పత్తి రైతుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

**గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ కమిటీ ఏర్పాటు**

రాష్ట్రంలో సమగ్ర విత్తన చట్టం తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం గతంలోనే ప్రత్యేక విత్తన బిల్లు డ్రాఫ్ట్ కమిటీని ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ కమిటీ రైతులు, విత్తన కంపెనీలు, సీడ్ ఆర్గనైజర్లు, డీలర్లు, పంపిణీదారులు, వ్యవసాయ అధికారులు తదితర వర్గాలతో సంప్రదింపులు నిర్వహించి, విత్తన రంగానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కమిటీ సూచనల మేరకు విత్తన చట్టాన్ని తీసుకురావడానికి సిద్ధమవుతున్న సమయంలోనే కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టం-2025పేరుతో ముసాయిదా బిల్లును రూపొందించిందని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం రూపొందించిన ముసాయిదా బిల్లుపై తెలంగాణ ప్రభుత్వం కూడా తన అభిప్రాయాలను తెలియజేస్తూ, కొన్ని అంశాలను సమ్మతించడంతో పాటు, మరికొన్ని అంశాలపై అభ్యంతరాలు, సూచనలు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని తెలిపారు.

**నెలలు గడిచినా కేంద్రం నుంచి ముందడుగు లేదు**

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం తన అభిప్రాయాలను, సూచనలను పంపి నెలలు గడిచినా విత్తన చట్టం విషయంలో కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో ముందడుగు పడలేదని మంత్రి తుమ్మల అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విత్తన చట్టాన్ని త్వరగా తీసుకురావాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసిందని తెలిపారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టం విషయంలో నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే ఒక పంటకాలం గడిచిపోయిందని, రైతుల ప్రయోజనాల కోసం ఇకపై మరింత జాప్యం చేయడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు.

**వచ్చే పంటకాలానికైనా రైతులకు మేలు జరిగేలా చర్యలు**

వచ్చే పంటకాలానికైనా విత్తన చట్టం అందుబాటులోకి తీసుకువచ్చి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర విత్తన బిల్లు డ్రాఫ్ట్ కమిటీ సూచనలు, రైతుల ప్రయోజనాలు, విత్తన రంగంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సమగ్ర విత్తన చట్టం రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ దేశంలోనే ప్రముఖ విత్తన ఉత్పత్తి రాష్ట్రంగా, గా గుర్తింపు పొందిన నేపథ్యంలో విత్తన రంగానికి సమగ్ర చట్టపరమైన వ్యవస్థ ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు.

**కేంద్రం నిర్ణయంతో సంబంధం లేకుండా రాష్ట్రం ముందుకు**

కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని తీసుకొచ్చినా, తీసుకురాకపోయినా రైతుల ప్రయోజనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి చట్టం తీసుకొచ్చినట్లయితే దానికి అనుగుణంగా రాష్ట్రంలో అమలు చర్యలు చేపడతామని, ఒకవేళ కేంద్రం నుంచి అనుమతి లభించని పక్షంలో కూడా రాష్ట్ర విత్తన బిల్లు డ్రాఫ్ట్ కమిటీ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా విత్తన బిల్లును రూపొందించి, తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టి, సభ్యుల ఆమోదంతో రాష్ట్రంలో అమల్లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.



**విత్తన రైతులకు చట్టపరమైన రక్షణ**

విత్తన ఉత్పత్తి రైతులకు చట్టపరమైన గుర్తింపు, రక్షణ కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైతు-విత్తన కంపెనీ మధ్య నేరుగా పారదర్శక ఒప్పంద వ్యవస్థ ఉండేలా చూడాలని, మధ్యవర్తుల పాత్రను నియంత్రించాలని సూచించారు. విత్తన ఉత్పత్తికి రైతులకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు పంట బీమా, నాణ్యతలేని విత్తనాల వల్ల పంట నష్టం జరిగితే రైతులకు పరిహారం అందేలా చట్టబద్ధమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**నకిలీ విత్తనాలపై కఠిన నియంత్రణ**

నకిలీ, నాసిరకం, అనధికార విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు కఠినమైన నియంత్రణ వ్యవస్థను రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. విత్తన ఉత్పత్తి ప్రాంతాలను క్రాప్ బుకింగ్, వ్యవస్థతో అనుసంధానం చేయాలని సూచించారు. మండల స్థాయిలో సీడ్ బ్యాంకులు, కమ్యూనిటీ సీడ్ బ్యాంకులను ప్రోత్సహించడంతో పాటు సంప్రదాయ, దేశీయ విత్తన రకాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**పంట నష్టపోయిన రైతులకు సత్వర పరిహారం**

నకిలీ, నాసిరకం లేదా నాణ్యతలేని విత్తనాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు సత్వరంగా పరిహారం అందేలా ప్రత్యేక చట్టబద్ధమైన వ్యవస్థను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. రైతుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు సమర్థవంతమైన ఏర్పాటు చేయాలని సూచించారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

తెలంగాణ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం, విత్తన ఉత్పత్తి రైతులకు న్యాయం చేయడం, నకిలీ విత్తనాలను అరికట్టడం, పంట నష్టానికి పరిహారం కల్పించడం, విత్తన ధరలు మరియు మార్కెట్‌ను నియంత్రించడం, విత్తన రంగంలో పారదర్శకత, బాధ్యతను పెంపొందించడం సమగ్ర విత్తన చట్టం ప్రధాన లక్ష్యాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల విషయంలో జాప్యానికి తావు లేకుండా, రాష్ట్ర విత్తన రంగానికి బలమైన చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# సార్ పై ఈసీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ





**● క్లెయిమ్స్, అభ్యంతరాల గడువును పొడిగించాలని వినతి**

**● సెప్టెంబర్ 16 వరకు ఉన్న గడువును..**

**● మరికొన్ని వారాలు పొడిగించాలని కోరిన సీఎం**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29 :** తుది ఓటర్ల జాబితా గడువునూ పొడిగించాలని విజ్ఞప్తి. 73.39 లక్షల ఎంట్రీలు కేటగిరీలో ఉన్నాయి. తాత్కాలికంగా వెళ్లిన వారిని కూడా.. శాశ్వతంగా తరలివెళ్లినట్లు పరిగణించే అవకాశం ఉందన్న సీఎం. ఓటర్లకు కొత్త చిరునామాలో నమోదుకు సాయం అందించాలి. నోటీసులకు స్పందించేందుకు ఓటర్లకు సమయం ఇవ్వాలన్న సీఎం. జాబితా నుంచి అర్హులు తొలగిపోకుండా చూడాలని వినతి. స్థాయిలో సిబ్బందిని మరింత పెంచాలని కోరిన సీఎం. ఈసీకి పూర్తి సహకారం అందిస్తామనిస్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

# తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్

**● మహాత్మ జ్యోతిబా పూలే ఓవర్‌సీస్ విద్యానిధి స్కీమ్ కింద విదేశాల్లో చదువుకునే బీసీ ఇబీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇచ్చే విషయమై ఈ నెల 27వ తేదిన బీసీ వెల్ఫేర్ కమిషనర్ శ్రీమతి బి. బాల మాయ దేవి విడుదల చేసిన ప్రకటనపై సవిరమైన వివరాలు కోరుతూ బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ ఒక లేఖ రాసారు.**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29 :** బీసీ వెల్ఫేర్ కమిషనర్ ఇచ్చిన ప్రకటనలో మొత్తం 350 మంది విద్యార్థులకు గానూ 250 మంది విద్యార్థులు బీసీ కులాలకు చెందినవారు, 100 మంది విద్యార్థులు ఇబీసీ విద్యార్థులుగా పేర్కొనడం జరిగింది. బీసీ వర్గానికి 250 గా మరియు ఇబీసీ వర్గానికి 100 గా ఏ ప్రమాణం ప్రకారం నిర్ణయించబడిందో వివరించాలని కోరడం జరిగింది. అదేవిధంగా గత సంవత్సరం ఈ కేటాయింపుల వివరాలను కోరడం జరిగింది.

# మల్లంపల్లి గ్రామంలో వివాహ శుభకార్యానికి ముందస్తుగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని





**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:** పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరిగాని కుమారస్వామి, హేమలత దంపతుల ఏకైక కుమార్తె పియాంకా వివాహ వేడుక ఎల్లుండి జరగనున్న నేపథ్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి వారి ఇంటికి వెళ్లి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, నూతన వస్త్రాలను బహుకరించారు. అలాగే వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న నూతన వదువుని ఆశీర్వదిస్తూ వారి వైవాహిక జీవితం ఆనందం, ప్రేమ, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఎమ్మెల్యే రాకతో గిరిగాని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ కుటుంబ శుభకార్యానికి విచ్చేసి ఆశీర్వదించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లాటరీ

**● ఆన్ లైన్ లో ఎంపికైనవారి వివరాలు**

**● అభ్యంతరాలు ఫిర్యాదులకు అవకాశం**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్ట్ 29:** ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకం లాటరీ ప్రక్రియలో భాగంగా శనివారం నాడు 1920 ఇండ్లను కేటాయించారు. ఖైరతాబాద్ కూకట్ పల్లి, బహదూర్ పుర, అంబర్ పేట నియోజకవర్గాల్లో నిర్మించనున్న ఇండ్లకు సంబంధించిన లాటరీని స్థానికంగా ఆయా ప్రాంతాల్లోని వివిధ ఫంక్షన్ హాళ్లలో నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లోనూ అధికారులు, దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా లాటరీ కొనసాగింది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 16 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న ఇండ్ల కోసం డిమాండ్ సర్వే ద్వారా దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. ప్రాథమిక అర్హతల నిర్ధారణ అనంతరం అర్హులైన వారికి లాటరీ ప్రక్రియ ద్వారా ఇండ్ల కేటాయింపు జరిపారు. ఆగస్టు 28 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ లాటరీ ప్రక్రియను గౌరవనీయులైన రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు శుక్రవారం నాడు ప్రారంభించారు. అందులో భాగంగా రెండవ రోజు కూడా లాటరీ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ప్రక్రియలో మూడవ రోజు ఆగస్టు 30వ తేదీ ఆదివారం నాడు నాడు శేరిలింగం పల్లి, మలక్ పేట, మేడ్చల్ ఇబ్రహీం పట్నం, నియోజకవర్గాలకు చెందిన లాటరీ నిర్వహిస్తారు.

**ఆన్ లైన్‌లో వివరాలు-అభ్యంతరాల స్వీకరణ**



ఇందిరమ్మ ఇల్లు టవర్స్ కోసం లాటరీలో ఎంపికైన వారి వివరాలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచుతున్నామని హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ శ్రీ విపి గౌతమ్ తెలిపారు. లాటరీలో ఎంపికైన వారి వివరాలను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. దరఖాస్తు స్వీకరణ సమయంలో ఎటువంటి ధ్రువపత్రాలను తీసుకోనందున, దరఖాస్తుదారులు ఇచ్చిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో నిర్ధారించుకునేందుకు ఈ పరిశీలన చేపడుతున్నామని తెలిపారు. అంతేకాకుండా లాటరీ లో ఎంపికైన వారి విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఫిర్యాదులు ఉంటే తెలియజేసే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. అర్హులైన వారికే ఇండ్ల కేటాయింపు జరగాలనే లక్ష్యంతో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో ఎటువంటి అపోహలు అనుమానాలకు తావు లేదని స్పష్టం చేశారు.

# మారిషస్‌లో తెలుగుకు తెలంగాణ అండ





● ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎంతో మారిషస్ బృందం భేటీ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ టాప్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29:** మారిషస్‌లో తెలుగు భాష, సంస్కృతి, పురాణ



ఇతిహాసాలను ప్రమోట్ చేసేందుకు ఆదేశానికి అన్ని విధాలా సహకరిస్తామని మారిషస్ ప్రతినిధులుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్ చెప్పారు. శనివారం నాడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో మారిషస్ పబ్లిక్ సర్వీస్, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల మంత్రి లచ్చునా రాజ్ పెంటియా బృందం ఉప ముఖ్యమంత్రితో భేటీ అయింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారితో మాట్లాడుతూ.. తెలంగాణ – మారిషస్ మధ్య సుదీర్ఘకాలంగా సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పారు. ఇరు దేశాల మధ్య ఉమ్మడి చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, ప్రజల మధ్య స్నేహపూర్వ సంబంధాలున్నామని గుర్తు చేశారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల ద్వారా తెలంగాణకు మారిషస్‌తో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. మారిషస్‌లోని తెలుగు సమాజం అక్కడి గొప్ప బహుళ సాంస్కృతిక సమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉందన్నారు. మారిషస్ ప్రభుత్వం చేపడుతున్న రామ భజనంను కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భట్టి విక్రమార్క చెప్పారు. విద్య, సాంస్కృతిక పరిశోధన, కళలు, భాష, సాంస్కృతిక అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. మారిషస్ లోని తెలుగు కల్చరల్ సెంటర్ లో లక్షలాదిమంది తెలుగు ప్రవాసులు తమ సంస్కృతి, సంప్రదాయాలను, భాష పరిరక్షణ చేస్తున్నారని మారిషస్ మంత్రి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సమాజం పట్ల తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు, తెలుగు భాష, సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించేందుకు చేస్తున్న కృషి పట్ల వారు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ



● సాధారణ పరిపాలన (రాజకీయ) శాఖ

● డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం, హైదరాబాద్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో భేటీ అయిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ.. ఉద్యమకారుల విజ్ఞప్తులపై సీఎం పూర్తి సానుకూలత: గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29 :** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ జీవో.679) చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు (కేకే) నేతృత్వంలో కమిటీ ప్రతినిధి బృందం నేడు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సుదీర్ఘంగా సమావేశమైంది. ఈ కీలక సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ పాల్గొన్నారు. ఇటీవల అమరవీరుల స్మారక చిహ్నం (అమరదీపం) వేదికగా 13,000 మందికి పైగా ఉద్యమకారులు, వివిధ జేఏసీలు, ప్రజాసంఘాలు, కవులు, కళాకారులు, మరియు మహిళా ఉద్యమకారులతో నిర్వహించిన విస్తృత స్థాయి సంప్రదింపుల వివరాలను, ఉద్యమకారుల వర్గీకరణ ముసాయిదా మరియు వారు సమర్పించిన ప్రధాన విజ్ఞప్తుల నివేదికను కమిటీ ముఖ్యమంత్రి కి సమర్పించి సమగ్రంగా వివరించింది.

**ఉద్యమకారుల సేవకు ప్రభుత్వం సిద్ధం - సీఎం ఎ. రేవంత్ రెడ్డి స్పందన:**

కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి .. ఉద్యమకారుల విజ్ఞప్తుల పట్ల అత్యంత సానుకూలంగా స్పందించారు.



ఆత్మగౌరవ సంక్షేమం: స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలను, భవిష్యత్తును పణంగా పెట్టిన తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం, వారి కుటుంబాలకు సేవ చేయడం ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

ఎలాంటి జాప్యం లేకుండా కసరత్తు పూర్తి: ఉద్యమకారుల గుర్తింపు సంక్షేమ కసరత్తును ఎక్కడా ఆలస్యం చేయకుండా, అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని కమిటీకి సూచించారు.

**కమిటీకి పూర్తి సహకారం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు:**

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, ఐఏఎస్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఐఏఎస్ వి.పి. గౌతమ్, ఐఏఎస్ ఎస్. శ్రీధర్, ఐఏఎస్ (ముఖ్యమంత్రి ఓఎస్డీలు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్ పోర్టల్ రూపకల్పన, డిజిటల్ దరఖాస్తుల స్వీకరణ, జిల్లాల వారీ సమన్వయం మరియు అవసరమైన పరిపాలనాపరమైన వనరుల కల్పనలో కమిటీకి పూర్తి స్థాయిలో అధికారిక సహకారాన్ని అందించాలని హాజరైన ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

**ముఖ్యమంత్రి కి కమిటీ కృతజ్ఞతలు:**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ జీవో నెం. 679 ద్వారా కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా.. ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లైన 250 గజాల నివాస స్థలాలు, ఆసరా పెన్షన్, హెల్త్ కార్డ్స్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం ఉద్యోగులకు గౌరవ గుర్తింపు తదితర అంశాలపై ఎంతో సానుకూలంగా స్పందించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి చైర్మన్ కేకే , కోదండరామ్ శోభన్ రెడ్డి గారు, రాములు నాయక్ గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రపంచవ్యాప్తంగా మున్నూరు కాపులను ఏకం చేయడమే లక్ష్యం

గ్లోబల్ మున్నూరు కాపు వ్యవస్థాపక చైర్మన్ వెంకట్ పెద్ది

**హైదరాబాద్, ఆగస్టు 29(భవిష్యత్ ప్రజాపాలన):** ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో నివసిస్తున్న మున్నూరు కాపు సమాజ బాంధవులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారికి సామాజిక, ఆర్థిక, వైద్య, న్యాయ, వృత్తిపరమైన సహాయ సహకారాలు అందించడమే గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ (జీఎంఏ) ప్రధాన లక్ష్యమని సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వెంకట్ పెద్ది తెలిపారు. తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్స్ ఫోరం ఆధ్వర్యంలో ఎర్రమంజిల్‌లోని హోటల్ మెర్క్యూర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అమెరికాతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాల్లో నివసిస్తున్న మున్నూరు కాపు కుటుంబాలకు అండగా నిలిచేందుకు జీఎంఏను ప్రారంభించినట్లు వెంకట్ పెద్ది తెలిపారు. అమెరికాలో నిర్వహించిన సంస్థ తొలి కన్వెన్షన్‌కు 2,500 మందికి పైగా హాజరయ్యారని, ప్రస్తుతం జీఎంఏలో 3 వేల మందికి పైగా సభ్యులు ఉన్నారని వివరించారు. విదేశాల్లో అనుకోని కష్టాలు ఎదురైనప్పుడు సమాజ సభ్యులకు తక్షణ సహాయం అందిస్తున్నామని చెప్పారు. కోవిడ్ సమయంలో తండ్రిని కోల్పోయి విదేశాల్లో చిక్కుకుపోయిన ఓ మున్నూరు కాపు యువతికి జీఎంఏ సహాయం అందించిన ఘటనను ఆయన గుర్తుచేశారు. సంబంధిత కాన్సులేట్ జనరల్ అధికారులతో మాట్లాడి, అర్ధరాత్రి సమయంలోనే వీసా స్టాంపింగ్‌కు ఏర్పాట్లు చేసి ఆమెను స్వదేశానికి పంపించేందుకు సహకరించినట్లు తెలిపారు. సమాజానికి చెందిన ఏ ఒక్కరికైనా కష్టకాలంలో అండగా




నిలవడమే జీఎంఏ ప్రధాన ఉద్దేశమన్నారు. భవిష్యత్తులో సంస్థను మరింత బలోపేతం చేసేందుకు లీగల్, బిజినెస్ ఫోరమ్‌లను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిభావంతులు, వ్యాపారవేత్తలు, న్యాయ వాదులు, వైద్యులు, విద్యార్థులు, యువతతో పాటు వివిధ రంగాల్లో ఉన్న వారందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి పరస్పర సహకారాన్ని పెంచుతున్నట్లు తెలిపారు. జీఎంఏ వెబ్‌సైట్ ద్వారా మ్యాట్రిమోనియల్ సేవలు, ఉద్యోగ అవకాశాల సమాచారం, డాక్టర్స్ గ్రూప్ ద్వారా వైద్య సహాయం, లీగల్ నెట్‌వర్క్ ద్వారా న్యాయ సహాయం వంటి ఉచిత సేవలను అందిస్తున్నట్లు వెల్లడించారు. సీనియర్ జర్నలిస్ట్ సుంకరి రామ్మూర్తి మాట్లాడుతూ కేవలం భవనాలు, ఫ్లైఓవర్లు, విమానాశ్రయాల నిర్మాణమే అభివృద్ధి కాదని, మానవాభివృద్ధి సూచికలు పెరిగినప్పుడే సమాజం నిజమైన ప్రగతి సాధించినట్లని అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి విద్య, వైద్యం, ఆర్థిక స్థితిగతులు, ఉపాధి అనే నాలుగు అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. గత 15-20 ఏళ్లలో మున్నూరు కాపు సమాజం వివిధ రాజకీయ పార్టీలుగా విడిపోవడం వల్ల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు సమాజ ఐక్యత, సామాజిక గుర్తింపు కోసం 'పటేల్' అనే పదాన్ని విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. యువతలో అవగాహన పెంచేందుకు 'పటేల్ యూత్ ఫోర్స్' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించామని, జీఎంఏ సహకరించిందని తెలిపారు. మున్నూరు కాపుల మూలాలు, ప్రాంతాల వారీ సంస్కృతి, చారిత్రక పరిణామాలపై పరిశోధన చేసి త్వరలో ప్రత్యేక పుస్తకాన్ని ప్రచురించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో తెలంగాణ విఠల్, సీనియర్ జర్నలిస్టులు ఆకుల రవీందర్, మ్యాడం మధు, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కాలిఫోర్నియా చాప్టర్ ప్రెసిడెంట్, నేషనల్ మెంబర్‌షిప్ కమిటీ వైస్ చైర్మన్ చంద్ర ఆవుల, పేరుక రమేష్, తుడి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సకు ఎంఆర్ఎన్ఏ కొత్త తరహా వ్యాక్సిన్..

# సైంటిస్టుల విజయం..

క్యాన్సర్ చికిత్సలో వ్యక్తిగతీకరించిన వైద్యం దిశగా మరో కీలక ముందడుగు పడింది. మోడెర్నా, మెర్క్ సంస్థలు అభివృద్ధి చేస్తున్న వ్యక్తిగతీకరించిన ఎంఆర్ఎన్ఏ క్యాన్సర్ వ్యాక్సిన్ మెలనోమా రోగులపై నిర్వహించిన ఫేజ్-3 క్లినికల్ ట్రయల్‌లో కీలక లక్ష్యాలను సాధించింది. ప్రతి రోగి కణితిలో కనిపించే ప్రత్యేక జన్యు మార్పులను గుర్తించి, వాటి ఆధారంగా ప్రత్యేకంగా రూపొందించే ఈ చికిత్స.. భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్స విధానాన్ని మరింత వ్యక్తిగతీకరించే అవకాశాలను చూపిస్తోంది. తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇంటిస్మెరాన్ ఆటోజీన్, వి940 లేదా ఎంఆర్ఎన్ఏ-4157గా పిలిచే ఈ ప్రయోగాత్మక చికిత్సను పూర్తిగా శస్త్రచికిత్స ద్వారా తొలగించిన అధిక ప్రమాద మెలనోమా ఉన్న రోగులపై పరీక్షించారు. ఈ చికిత్సతో పాటు ఇప్పటికే వినియోగంలో ఉన్న పెంబ్రోలిజుమాబ్ అనే ఇమ్యూనోథెరపీని ఇవ్వగా.. పెంబ్రోలిజు మాబ్‌ను మాత్రమే తీసుకున్న వారితో పోలిస్తే క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో మెరుగైన ఫలితాలు కనిపించాయి. అలాగే క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించకుండా ఉండే వ్యవధిలోనూ ప్రయోజనం కనిపించింది.

**క్యాన్సర్ కణాలను గుర్తించి దాడి చేసేలా..**

సాధారణంగా ఇన్ఫెక్షన్లను నివారించేందుకు ఇచ్చే వ్యాక్సిన్లకు భిన్నంగా క్యాన్సర్ వ్యాక్సిన్లు చికిత్స కోసం ఉపయోగించే విధానాన్ని లక్ష్యంగా చేసుకుంటాయి. క్యాన్సర్ కణాలను గుర్తించి వాటిపై దాడి చేసేలా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించడం వీటి ప్రధాన ఉద్దేశం. ఈ కొత్త విధానంలో ప్రతి రోగి కణితిని ప్రత్యేకంగా విశ్లేషించి, సాధారణ కణాల్లో కనిపించని క్యాన్సర్‌కు సంబంధించిన జన్యు మార్పులను గుర్తిస్తారు. కణితిలోని కొన్ని జన్యు మార్పుల వల్ల అసాధారణ ప్రొటీన్లు లేదా వాటి చిన్న భాగాలు ఏర్పడతాయి. వీటినే నియోఆంటిజెన్లు అంటారు. ఇవి ఆరోగ్యకరమైన కణాలకు, క్యాన్సర్ కణాలకు మధ్య తేడాను గుర్తించేందుకు రోగనిరోధక వ్యవస్థకు ఒక రకమైన సంకేతాలుగా పనిచేస్తాయి. వ్యక్తిగతీకరించిన నియోఆంటిజెన్ వ్యాక్సిన్ ఈ ప్రత్యేక లక్ష్యాలను గుర్తించేలా రోగనిరోధక కణాలకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా నిర్ణయించుకుంటుంది. ఈ చికిత్సలో మొదటి దశ రోగి కణితి నుంచే ప్రారంభమవుతుంది. మెలనోమాను శస్త్రచికిత్స ద్వారా తొలగించిన తర్వాత కణితి జన్యు సమాచారాన్ని విశ్లేషిస్తారు. క్యాన్సర్ కణాల్లో ఉండి, సాధారణ కణాల్లో లేని జన్యు మార్పులను గుర్తించి, వాటిలో రోగనిరోధక వ్యవస్థకు లక్ష్యాలుగా ఉపయోగపడే నియోఆంటిజెన్లను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత




ఆ రోగికి ప్రత్యేకంగా సరిపోయే ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్‌ను తయారు చేస్తారు.

**రోగ నిరోధక వ్యవస్థకు నేర్చుకునే శక్తి..**

శరీరంలోకి ఇచ్చిన తర్వాత ఎంఆర్ఎన్ఏ కణాలకు కొన్ని నిర్దిష్ట యాంటిజెన్లను తయారు చేయడానికి అవసరమైన సూచనలను అందిస్తుంది. దీంతో రోగనిరోధక వ్యవస్థ ఆ లక్ష్యాలను గుర్తించడం నేర్చుకుని, వాటిపై దాడి చేసే టీ-కణాల ప్రతిస్పందనను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ విధంగా క్యాన్సర్ కణాలను ప్రత్యేకంగా గుర్తించే రోగనిరోధక ప్రతిస్పందనను ప్రేరేపించడమే వ్యాక్సిన్ ఉద్దేశం. ఈ వ్యాక్సిన్‌ను పెంబ్రోలిజుమాబ్‌తో కలిపి ఉపయోగిస్తున్నారు. పెంబ్రోలిజుమాబ్ ఒక పీడీ-1 ఇమ్యూన్ చెక్‌పాయింట్ ఇన్హిబిటర్. రోగనిరోధక కణాలు క్యాన్సర్‌పై దాడి చేయకుండా అడ్డుకునే ఒక రకమైన బ్రేక్ ను తొలగించడంలో ఇది సహాయపడుతుంది. అందువల్ల ఈ రెండు చికిత్సలు భిన్నమైన మార్గాల్లో పనిచేస్తాయి. వ్యాక్సిన్ రోగనిరోధక వ్యవస్థకు ఏ క్యాన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకోవాలో నేర్పిస్తే.. పెంబ్రోలిజుమాబ్ వాటిపై దాడి చేయడాన్ని అడ్డుకునే రోగనిరోధక వ్యవస్థ బ్రేక్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. ఫేజ్-3 ఇంటర్‌పాత్-001 ట్రయల్‌లో పూర్తిగా శస్త్రచికిత్స ద్వారా తొలగించిన స్టేజ్ 2బి నుంచి 4 వరకు ఉన్న మెలనోమా రోగులు 1,137 మంది పాల్గొన్నారు. వీరిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూప్‌కు ఇంటిస్మెరాన్ ఆటోజీన్‌తో పాటు పెంబ్రోలిజుమాబ్ ఇవ్వగా.. మరో గ్రూప్‌కు పెంబ్రోలిజుమాబ్‌ను మాత్రమే అందించారు.

**శరీరంలో వ్యాప్తి చెందకుండా..**

ఈ అధ్యయనంలో వ్యాక్సిన్-పెంబ్రోలిజుమాబ్ కలయిక రీకరెన్స్-ఫ్రీ సర్వైవల్ అంటే క్యాన్సర్ తిరిగి కనిపించకుండా ఉండే వ్యవధికి సంబంధించిన ప్రధాన లక్ష్యాన్ని సాధించింది. అలాగే డిస్టెంట్ మెటాస్టాసిస్-ఫ్రీ సర్వైవల్ అంటే క్యాన్సర్ శరీరంలోని దూర ప్రాంతాలకు వ్యాపించకుండా ఉండే వ్యవధికి సంబంధించిన కీలక ద్వితీయ లక్ష్యాన్ని కూడా సాధించింది. పెంబ్రోలిజుమాబ్‌ను మాత్రమే తీసుకున్న వారితో పోలిస్తే ఈ రెండు అంశాల్లోనూ గణాంకపరంగా ముఖ్యమైన, వైద్యపరంగా ఉపయోగకరమైన మెరుగుదల కనిపించినట్లు సంస్థలు వెల్లడించాయి. అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్నవి ఫేజ్-3 ట్రయల్‌కు సంబంధించిన ప్రాథమిక ఫలితాలు మాత్రమే. మొత్తం డేటా ఇంకా పూర్తిగా వెల్లడించలేదు. ముఖ్యంగా రోగులు ఎంతకాలం జీవించారు అనే ఓవరాల్ సర్వైవల్ సహా మరికొన్ని ఫలితాలపై ఇంకా ఫాలో-అప్ కొనసాగుతోంది. పూర్తి వివరాలను భవిష్యత్తులో జరిగే వైద్య సదస్సులో వెల్లడించనున్నట్లు సంస్థలు తెలి పాయి. అందువల్ల ఫేజ్-3 ట్రయల్ విజయవంతమైందన్న విషయం ముఖ్యమైన ముందడుగు అయినప్పటికీ.. వ్యాక్సిన్ వెంటనే అందుబాటులోకి వస్తుందని మాత్రం అర్థం కాదు.

**కీలక ముందడుగు..**

మోడెర్నా-మెర్క్ వ్యక్తిగతీకరించిన మెలనోమా వ్యాక్సిన్ క్యాన్సర్ చికిత్సలో ఒక ఆసక్తికరమైన పరిణామంగా నిలుస్తోంది. దీని ప్రత్యేకత కేవలం ఎంఆర్ఎన్ఏ సాంకేతికతను ఉపయోగించడంలోనే లేదు. రోగి సొంత కణితిలోని జన్యు మార్పులను గుర్తించి, వాటి ఆధారంగా రోగనిరోధక వ్యవస్థకు ప్రత్యేకమైన లక్ష్యాలను అందించడంలో ఉంది. ఫేజ్-3 ఇంటర్‌పాత్-001 ట్రయల్ ఫలితాలు శస్త్రచికిత్స తర్వాత క్యాన్సర్ తిరిగి రావకుండా, ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ఉండే వ్యవధిని పెంచడంలో ఈ వ్యక్తిగతీకరించిన విధానం ఉపయోగపడే అవకాశాన్ని సూచిస్తున్నాయి. అయితే దీన్ని ఇప్పుడే అన్ని రకాల క్యాన్సర్లకు పనిచేసే క్యాన్సర్ వ్యాక్సిన్ గా


# మహిళలు అప్పర్ బాడీ కండరాలు బలంగా మారాలంటే

# ఏం చేయాలి.. వ్యాయామం కష్టమా..?

బలమైన అప్పర్ బాడీ కండరాలు ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. రోజువారీ జీవితంలో వస్తువులను ఎత్తడం, తోయడం, లాగడం, మోయడం వంటి పనులు సులభంగా చేయడానికి ఇవి సహాయపడతాయి. అంతేకాకుండా మంచి శరీర భంగిమను కొనసాగించడంలో, వెన్నునొప్పి, గాయాల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా అప్పర్ బాడీ బలం కీలక పాత్ర పోషిస్తుంది. అయితే పురుషులతో పోలిస్తే మహిళల్లో పైభాగంలో కండరాల పరిమాణం సాధారణంగా తక్కువగా ఉండటం వల్ల వారికి అప్పర్ బాడీ వ్యాయామాలు కొంత కష్టంగా అనిపిస్తాయి. మహిళల్లో మొత్తం కండరాల పరిమాణం సగటున పురుషుల కంటే తక్కువగా ఉంటుంది. అలాగే మహిళల శరీరంలో కండరాల పంపిణీ కూడా భిన్నంగా ఉంటుంది. పైభాగంతో పోలిస్తే కాళ్లు, తొడలు వంటి దిగువ భాగంలో ఎక్కువ కండర ద్రవ్యరాశి ఉండే అవకాశం ఉంటుంది. సాధారణంగా మహిళల్లో పురుషులతో పోలిస్తే అప్పర్ బాడీ కండరాల పరిమాణం సుమారు 40 శాతం తక్కువగా ఉంటుందని ఈ వివరాలు సూచిస్తున్నాయి.

**అప్పర్ బాడీ వ్యాయామాలు చేయలేరా..?**

ఛాతీ, భుజాలు, చేతులు వంటి ప్రాంతాల్లో మహిళల కండరాల క్రాస్-సెక్షనల్ ఏరియా కూడా సాధారణంగా చిన్నగా ఉంటుంది. దీంతో పుష్-అప్స్, పుల్-అప్స్ వంటి వ్యాయామాలను చేయడం కొంత కష్టంగా



అనిపిస్తుంది. శరీర నిర్మాణంలో ఉండే తేడాలు కూడా దీనిపై ప్రభావం చూపుతాయి. మహిళల్లో సాధారణంగా వెడల్పైన పెల్విస్, భిన్నమైన భుజాల నిర్మాణం ఉండటం వల్ల కొన్ని వ్యాయామాల్లో శరీరాన్ని స్థిరంగా ఉంచడం, సరైన లీవరేజ్ పొందడం కాస్త కష్టమవుతుంది. హార్మోన్లు కూడా కండరాల అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మహిళల్లో పురుషులతో పోలిస్తే టెస్టోస్టెరాన్ స్థాయిలు సాధారణంగా చాలా తక్కువగా ఉంటాయి. కండరాల అభివృద్ధి, బలాన్ని పెంచడంలో టెస్టోస్టెరాన్ పాత్ర ఉండటంతో ఈ హార్మోన్ల తేడా కూడా అప్పర్ బాడీ బలంలో వ్యత్యాసానికి ఒక కారణంగా ఉంటుంది. అయితే అప్పర్ బాడీ వ్యాయామాలు మహిళలకు కష్టంగా అనిపించడం అంటే వారు వాటిని చేయలేరని కాదు. సరైన శిక్షణతో క్రమంగా బలాన్ని పెంచుకోవచ్చు. వారానికి రెండు నుంచి మూడు సార్లు అప్పర్ బాడీకి సంబంధించిన వ్యాయామాలు చేయడం ద్వారా కండరాలకు క్రమమైన శిక్షణ అందుతుంది. దీనివల్ల కాలక్రమేణా కండరాల బలం, పనితీరు మెరుగుపడుతాయి.

**తక్కువ బరువుతో ప్రారంభించాలి..**

బరువులు ఎత్తే విషయంలో కూడా క్రమంగా ప్రతిఘటనను పెంచడం ఉపయోగకరంగా ఉంటుంది. మొదట తక్కువ బరువుతో ప్రారంభించి, శరీరం అలవాటు పడుతున్న కొద్దీ చిన్నచిన్న దశల్లో బరువును పెంచడం ద్వారా కండరాలకు మరింత సవాలు ఇవ్వవచ్చు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట



● ప్రజా సమస్యలు, హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య :** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న వారం రోజుల పోరుబాటను విజయవంతం చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ, వెయ్యి రోజులు గడిచినా అమలు కాని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలను ప్రజల ముందుంచి ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**సెప్టెంబర్ 2 - ఆరు గ్యారెంటీల వైఫల్యంపై ధర్నాలు**
నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారెంటీల వైఫల్యంపై ధర్నాలు నిర్వహించాలి. 420 హామీల మోసాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ భారీ ఫ్లెక్సీలు ప్రదర్శించడంతో పాటు, ప్రజలకు బాకీ ఉన్న హామీలను వివరిస్తూ 'బాకీ కార్డులు' ఇంటింటికీ పంపిణీ చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.

**సెప్టెంబర్ 3 - వ్యవసాయ విధ్వంసంపై రైతు సదస్సులు**
అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులు నిర్వహించి సాగునీరు, విద్యుత్, యూరియా, రైతు బీమా తదితర సమస్యలపై రైతులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్‌లో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్యపై కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

**సెప్టెంబర్ 4 - మహిళలు, వికలాంగులతో ప్రత్యేక సదస్సులు**
మహిళలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రత్యేక సదస్సులు నిర్వహించాలి. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలిపారు. హామీలు అమలు చేయని ప్రభుత్వానికి నిరసనగా వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

**సెప్టెంబర్ 5 - విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు**
నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు నిర్వహించి ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్, సింగరేణి ప్రాంతాల్లో ప్రత్యేక నిరసన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**సెప్టెంబర్ 6 - నగర, గ్రామీణ సమస్యలపై నిరసనలు**
హైదరాబాద్‌లో నగర సమస్యలపై ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి తాగునీరు, వీధిదీపాలు, ట్రాఫిక్,శాంతిభద్రతల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, పల్లెల సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

**సెప్టెంబర్ 7 - ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాలు**



ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ హామీల వైఫల్యంపై వినతిపత్రాలు సమర్పించాలని, 420 హామీల అమలులో వైఫల్యంపై జిల్లా, మండల కేంద్రాల్లో ప్రభుత్వానికి ఫిర్యాదులు అందజేయాలని సూచించారు.

**సెప్టెంబర్ 8 - పోరుబాటపై ప్రెస్‌మీట్లు**
వారం రోజుల పాటు నిర్వహించిన పోరుబాట కార్యక్రమాలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్థ పాలన, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఉందని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభమయ్యే పోరుబాటలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,రాజూ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,మాజీ మండలాల అధ్యక్షులు ఎసీ రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రమావత్ దాస్రూ నాయక్,చింతపల్లి సుభాష్,బొడ్డు గోపాల్ గౌడ్,కేసాని లింగా రెడ్డి, ముత్యాల సర్వయ్య,రెటీనేని ముత్యపు రావు, జార్పుల లోక్య నాయక్, మునగాల అంజి రెడ్డి,మారం రవీందర్ రెడ్డి, నీల రవికుమార్, మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కేతావత్ రవీందర్, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





**నాగర్‌కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ భాషా సంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి జయంతిని స్మరించుకుంటూ ప్రతి ఏటా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుగు అధ్యాపకులు డాక్టర్ రాఘవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి వ్యవహారిక భాషా ఉద్యమానికి పితామహుడని, తెలుగుభాష అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు తెలుగుభాష పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల పూలతో పెద్ద అక్షరాల్లో "తెలుగు" అని ఆకట్టుకునేలా రూపొందించారు. అనంతరం విద్యార్థులు తెలుగు భాష ప్రాముఖ్యతపై ప్రసంగించడంతో పాటు పాటలు పాడి అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ అంజయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ వనిత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉమాదేవి, అధ్యాపకులు కోదండరాములు, రామకృష్ణ, శైలజతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆగస్టు 31న "విముక్త దివాస్"గా అధికారికంగా నిర్వహించాలి



● రాష్ట్ర ప్రభుత్వానికి, సంచార, విముక్త జాతుల ఐక్య వేదిక డిమాండ్

**భవిష్యత్తు ప్రజాపాలన / హిమాయత్ నగర్ :** బ్రిటిష్ కాలం నాటి క్రూరమైన "క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ (CTA) – 1871" రద్దయి, సంచార జాతులకు స్వేచ్ఛ లభించిన ఆగస్టు 31న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా "విముక్త దివాస్" గా గుర్తించి, ఘనంగా నిర్వహించాలని సంచార, విముక్త జాతుల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో సంచార, విముక్త జాతుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మీనగ గోపి బోయ మాట్లాడారు. సంచార, అర్ధ-సంచార, విముక్త జాతుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన సంచార కులాల విద్యార్థులకు విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు, వసతి సౌకర్యాలు కల్పించాలని కోరారు. తరతరాలుగా స్థిర నివాసం లేక అల్లాడుతున్న సంచార కుటుంబాలకు వెంటనే శాశ్వత నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను సులభతరం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారూ.దశాబ్దాలుగా వివక్షకు, నిర్లక్ష్యానికి గురవుతున్న సంచార బిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆగస్టు 31న "విముక్త దివాస్" జీవో (G.O.) విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వేదిక కన్వీన రులు పూసల శ్రీనివాస్, జగిపాష్, గగనం వెంకటస్వామి, గుజల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణహితకు పునరుజ్జీవం..

## తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల బ్యారేజీకి తెలంగాణ పట్టు


- సెప్టెంబర్ 1న ఢిల్లీలో తెలంగాణ--మహారాష్ట్ర కీలక అంతర్రాష్ట్ర చర్చలు
- సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల జల సంప్రదింపులు
- 152 మీటర్ల ఎత్తు సాధ్యమైతే గురుత్వాకర్షణతో సుందిళ్లకు దాదాపు 80 టీఎంసీల ప్రాణహిత జలాలు
- భారీ ఎత్తిపోతల భారం తగ్గించి.. విద్యుత్ వ్యయానికి కళ్లెం వేసే దిశగా అడుగులు
- ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డిలో కోల్పోయిన ఆయకట్టుకు తిరిగి జలభరోసా
- రాష్ట్ర జల ప్రయోజనాల పరిరక్షణలో రాజీ లేదు

మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పునరుజ్జీవింపజేసి, అసలు పథకంలో తెలంగాణ రైతాంగానికి ఉద్దేశించిన సాగునీటి ప్రయోజనాలను తిరిగి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత నదిపై 152 మీటర్ల స్థాయిలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర సమ్మతి సాధించడమే తెలంగాణ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను భారీ ఎత్తిపోతల అవసరం లేకుండా సహజ గురుత్వాకర్షణ ద్వారా సుందిళ్ల బ్యారేజీ వరకు తరలించే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ–మహారాష్ట్ర మధ్య జరగనున్న కీలక అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం సాయంత్రం ఉన్నతస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్, ఇంజినీర్–ఇన్–చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్‌బాబుతో పాటు నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఢిల్లీ సమావేశంలో తెలంగాణ తరఫున వినిపించాల్సిన సాంకేతిక, న్యాయపరమైన వాదనలు, 152మీటర్ల బ్యారేజీ వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గురుత్వాకర్షణ ద్వారా నీటి తరలింపు సాధ్యాసాధ్యాలను కూలంకషంగా సమీక్షించారు. రెండు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలకు కేంద్రం వేదిక కల్పించిన నేపథ్యంలో తెలంగాణ జల ప్రయోజనాలను బలమైన సాంకేతిక ఆధారాలతో ప్రతిపాదించేందుకు ఈ సన్నాహక సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. సెప్టెంబర్ 1న జరిగే అంతర్రాష్ట్ర సమావేశానికి కేంద్ర జల సంఘం (జలౌజ) చైర్మన్ అధ్యక్షత వహిస్తారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల ఉన్నతాధికారులతో పాటు సీడబ్ల్యూసీలోని కీలక డైరెక్టరేట్ల అధిపతులు ఇందులో పాల్గొంటారని చెప్పారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ ఎత్తు, ముంపు ప్రభావం, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, అంతర్రాష్ట్ర అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయని వెల్లడించారు. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య అధికారిక చర్చల ప్రక్రియ ప్రారంభం కావడమే ప్రాణహిత పునరుజ్జీవనంలో ఒక కీలక ముందడుగని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ కేంద్రంతో నిరంతరం జరిపిన సంప్రదింపులు, ఉత్తర ప్రత్యుత్తరాల ఫలితంగానే ఈ చర్చలకు మార్గం సుగమమైందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రైతాంగానికి మొదట ఉద్దేశించిన సాగునీటి ప్రయోజనాలను తిరిగి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం 2016లో అంగీకరించిన 148 మీటర్ల స్థాయికి బదులుగా 152 మీటర్ల స్థాయిలో తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర సమ్మతి పొందేందుకు తెలంగాణ ప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. రెండు మీటర్ల అదనపు స్థాయి తెలంగాణకు జల వినియోగం, నీటి తరలింపు పరంగా గణనీయమైన సాంకేతిక ప్రయోజనాన్ని కల్పిస్తుందని వివరించారు. పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (CWPRS)నిర్వహించిన సాంకేతిక అధ్యయనాల ప్రకారం 148 మీటర్ల స్థాయిలో మహారాష్ట్ర భూభాగంలో సుమారు 1,150 ఎకరాలు, 152 మీటర్ల స్థాయిలో 2,500 ఎకరాలకు పైగా ముంపునకు గురయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. "148 మీటర్ల వద్ద కూడా ముంపు ఉంది. 152 మీటర్ల వద్ద కూడా ముంపు ఉంటుంది. ముంపు అంశంపై మహారాష్ట్రతో సంప్రదింపులు అనివార్యమైనప్పుడు తెలంగాణకు సాంకేతికంగా అత్యధిక ప్రయోజనం కలిగించే 152 మీటర్ల స్థాయికి సమ్మతి సాధించేందుకు గత ప్రభుత్వం మరింత సమర్థంగా చర్చించి ఉండాల్సింది. రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలను తగినంతగా పరిరక్షించకుండా 148మీటర్లకు అంగీకరించడం వల్ల తెలంగాణ ఒక కీలక అవకాశాన్ని కోల్పోయింది" అని మంత్రి పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి వద్ద 152మీటర్ల స్థాయిలో బ్యారేజీ నిర్మాణం సాధ్యమైతే దాదాపు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను సహజ గురుత్వాకర్షణతో సుందిళ్ల బ్యారేజీ వరకు తరలించే అవకాశం ఏర్పడుతుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. భారీ ఎత్తిపోతల వ్యవస్థల ద్వారా నీటిని తరలించేందుకు అవసరమయ్యే విద్యుత్ వినియోగం, ఏటా భరించాల్సిన నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గుతాయని చెప్పారు. గురుత్వాకర్షణ ఆధారిత నీటి తరలింపు సాగునీటి వ్యవస్థను మరింత విశ్వసనీయంగా, ఆర్థికంగా సుస్థిరంగా మార్చగలదని పేర్కొన్నారు. ప్రాణహిత ప్రతిపాదనకు 1975, 1978 అంతర్రాష్ట్ర ఒప్పందాలు బలమైన న్యాయ, సంస్థాగత పునాదిగా ఉన్నాయని మంత్రి తెలిపారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలు ప్రాణహిత ప్రాజెక్టును పరస్పర ప్రయోజనాల కోసం సంయుక్తంగా లేదా స్వతంత్రంగా అభివృద్ధి చేసుకునేందుకు ఆ ఒప్పందాలు అవకాశం కల్పించాయని గుర్తుచేశారు. ప్రస్తుతం చేపడుతున్న ప్రయత్నం కొత్తగా పుట్టుకొచ్చిన ఆలోచన కాదని, దశాబ్దాల క్రితం ఏర్పడిన అంతర్రాష్ట్ర అవగాహనకు అనుగుణంగా తెలంగాణ ప్రయోజనాలను సాధించే ప్రయత్నమని పేర్కొన్నారు. అసలు ప్రాణహిత–చేవెళ్ల సుజల స్రవంతి పథకం సుమారు 16.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో రూపుదిద్దుకుందని మంత్రి గుర్తుచేశారు. అనంతరం జరిగిన ప్రాజెక్టు పునరాకల్పన, పునర్వ్యవస్థీకరణలో అసలు ప్రతిపాదిత ఆయకట్టులోని గణనీయమైన ప్రాంతాలు సాగునీటి ప్రయోజనాలకు దూరమయ్యాయని తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లాలో ప్రాజెక్టుఎగువ ప్రాంతాల్లోని దాదాపు రెండు లక్షల ఎకరాలకు సమర్థమైన సాగునీటి వనరు లేకుండా పోయిందన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్దం దాటినా అసలు ప్రాణహిత–చేవెళ్ల పథకం ద్వారా నీరందుతుందని ఆశించిన రైతుల నిరీక్షణ కొనసాగుతూనే ఉందని పేర్కొన్నారు. "అసలు ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుతుందని ఆశించిన రైతులు పదేళ్లకు పైగా ఎదురుచూశారు. వారికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాణహిత పునరుజ్జీవనం అంటే కేవలం ఒక బ్యారేజీ నిర్మించడం కాదు; సాగునీటి హామీ కోల్పోయిన ప్రాంతాలకు తిరిగి జలభరోసా కల్పించడం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లోని చివరి ఆయకట్టు ప్రాంతాలు కూడా అసలు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును పునరాకల్పన చేసిన సమయంలో కీలక ప్యాకేజీలను తొలగించడంతో ఆయా ప్రాంతాలు తమకు ఉద్దేశించిన సాగునీటి వనరును కోల్పోయాయని పేర్కొన్నారు.అసలు ఆయకట్టులో ఉన్నప్పటికీ పునరాకల్పన చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో ఈ ప్రాంతాలకు తగిన జలభరోసా లభించలేదన్నారు. అందువల్ల ప్రస్తుత ప్రభుత్వ ప్రాణహిత పునరుజ్జీవన ప్రణాళిక తుమ్మిడిహట్టి వద్ద ఒక బ్యారేజీ నిర్మాణానికే పరిమితం కాదని, పునరాకల్పనలో సాగునీటి ప్రయోజనాలు కోల్పోయిన ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డి ప్రాంతాలకు అసలు ప్రాజెక్టులో కల్పించిన ప్రయోజనాలను తిరిగి అందించడమే విస్తృత లక్ష్యమని ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1న జరిగే సమావేశంలో 152 మీటర్ల ప్రతిపాదిత బ్యారేజీ స్థాయి, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, అంతర్రాష్ట్ర అంశాలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తామని మంత్రి తెలిపారు. మహారాష్ట్రతో సానుకూలంగా, నిర్మాణాత్మకంగా చర్చలు జరుపుతూనే తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన నదీజల ప్రయోజనాల విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు. "తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన ప్రతి నీటి చుక్కను కాపాడటం మా ప్రభుత్వ బాధ్యత. మహారాష్ట్రతో సుహృద్భావ వాతావరణంలో నిర్మాణాత్మక చర్చలు జరుపుతాం. గరిష్ఠ ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ, భారీ ఎత్తిపోతలపై ఆధారాన్ని తగ్గించి, రాష్ట్రంపై ఏటా పడే విద్యుత్ వ్యయభారాన్ని గణనీయంగా తగ్గించగల ప్రాణహిత ప్రాజెక్టును పునరుజ్జీవింపజేయడమే మా సంకల్పం. తెలంగాణ రైతాంగానికి ఒకప్పుడు ఇచ్చిన జలహామీని కార్యరూపంలోకి తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

# జీర్ణాశయంలో ఇన్ఫెక్షన్ వచ్చిన వారు ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి.. ఏయే జాగ్రత్తలను పాటించాలి..



కడుపులో ఇన్ఫెక్షన్, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వచ్చినప్పుడు జీర్ణవ్యవస్థకు విశ్రాంతి ఇవ్వాలని చాలామంది భావిస్తారు. అందుకే అరటిపండు, అన్నం, యాపిల్‌సాస్, టోస్ట్‌తో కూడిన బ్రాట్ డైట్ ను చాలాకాలంగా పాటిస్తున్నారు. అయితే కేవలం ఈ నాలుగు ఆహారాలకే పరిమితం కావడం వల్ల శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు అందవని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వాంతులు, తీవ్రమైన విరేచనాలు తగ్గుముఖం పట్టిన తర్వాత క్రమంగా వైవిధ్యమైన, ముఖ్యంగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం జీర్ణవ్యవస్థ కోలుకోవడానికి సహాయపడుతుంది. కలుషితమైన ఆహారం లేదా నీటి కారణంగా వచ్చే కడుపు ఇన్ఫెక్షన్ జీర్ణవ్యవస్థ సాధారణ పనితీరును ప్రభావితం చేస్తుంది. దీంతో విరేచనాలు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమయంలో తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై భారం తగ్గుతుంది. అయితే కోలుకునే ప్రక్రియలో శరీరానికి ద్రవాలు, ఎలక్ట్రోలైట్లు మాత్రమే కాకుండా తగినంత శక్తి, విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు కూడా అవసరం.

**ఎలాంటి ఆహారాలు ముఖ్యం..**
అరటిపండ్లు, అన్నం, యాపిల్‌సాస్, టోస్ట్‌తో కూడిన బ్రాట్ డైట్‌లోని ఆహారాలు సాధారణంగా తేలికగా జీర్ణమవుతాయి. అందువల్ల కడుపు ఇబ్బందిగా ఉన్నప్పుడు ఇవి కొంత ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈ ఆహారాల్లో పోషక వైవిధ్యం పరిమితంగా ఉంటుంది. వాంతులు, విరేచనాల వల్ల శరీరంలోని నీరు, ఎలక్ట్రోలైట్లు తగ్గిపోయే అవకాశం ఉన్నందున కేవలం ఈ ఆహారాలపై ఆధారపడటం పూర్తిస్థాయి పోషక అవసరాలను తీర్చదు. వాంతులు, తీవ్రమైన విరేచనాలు తగ్గిన తర్వాత ఒక్కసారిగా సాధారణ ఆహారానికి మారకుండా క్రమంగా వివిధ రకాల ఆహారాలను తీసుకోవడం మంచిది. ముఖ్యంగా అరటిపండ్లు, ఓట్స్, యాపిల్స్, క్యారెట్లు, ఆలుగడ్డలు వంటి కరిగే ఫైబర్ (సాల్యుబుల్ ఫైబర్) ఉండే ఆహారాలు ఈ దశలో ఉపయోగకరంగా ఉంటాయి. కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థలో నీటిని పీల్చుకుని జెల్ లాంటి పదార్థంగా మారుతుంది. దీంతో పలుచని విరేచనాలను కొంతవరకు నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ కేవలం మలాన్ని నియంత్రించడానికే కాకుండా పేగుల్లోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాకు ఆహారంగా కూడా పనిచేస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్ సమయంలో పేగులలోని మైక్రోబయోమ్ ప్రభావితమయ్యే అవకాశం ఉంటుంది.

**మొక్కల ఆధారిత ఆహారాలు అయితే..**
మొక్కల ఆధారిత ఆహారాల ద్వారా శరీరానికి అవసరమైన కొన్ని విటమిన్లు, ఖనిజాలు కూడా లభిస్తాయి. ఉదాహరణకు అరటిపండ్లు, ఇతర పండ్లు, కూరగాయల ద్వారా లభించే పొటాషియం శరీరానికి అవసరమైన ఖనిజాల్లో ఒకటి.

# నోటీసులపై విచారణ..

## అర్హులైన ఓటర్ల పేర్ల పునఃనమోదుకు సిఫారసు




● ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా పోలింగ్ కేంద్రాల వారీగా విచారణ

**శంకర్‌పల్లి, ఆగస్టు 29, చేవెళ్ల నియోజకవర్గం :** ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా శంకర్‌పల్లి మండల పరిధిలోని 80, 81, 82 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి జారీ చేసిన నోటీసులపై శనివారం విచారణ నిర్వహించినట్లు ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పేర్లకు సంబంధించిన ఆధారాలను సమర్పించగా, వాటిని పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన వారి పేర్లను తిరిగి ఓటరు జాబితాలో నమోదు చేయడానికి సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాలో నమోదుకు సంబంధించి ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే సరైన ఆధారాలను సమర్పించడం ద్వారా వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ విచారణ కార్యక్రమంలో సంబంధిత బీఎల్ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీవరేజ్ సమస్యల పరిష్కారానికి జలమండలిలో ఎంజీఆర్ వినతి





భారత రాష్ట్ర సమితి
BHARAT RASHTRA SAMITHI
Manne Govardhan Reddy (MGR)
Khairatabad Constituency Contested MLA & Incharge

Lr.No.2908-1/BRS Inch/Khairatabad/HMWS&SB Dated: 29/08/2026

To,
THE CHIEF GENERAL MANAGER (CGMs – O & D)
HMWSSB
Hyderabad,
Telangana.

Sub: Request Regarding for required for New Sewerage pipe line at Andhra Galli & GHMC Community Hall at Srinivas Nagar in khairatabad- 219 division in khairatabad Constituency-Reg.

Respected Sir

I would like to bring it to your kind notice that Regarding for New Sewerage pipe line at Andhra Galli & GHMC Community Hall at Srinivas Nagar in khairatabad- 219 division in khairatabad Constituency. Required in our division Locality people were suffering a lot with damaged old sewerage pipe lines as it is In the local Residency request and it's a very old line Several times Damaged lines are overflowing and water pollution, Locality Residency were requesting me to continuously for new lines.

New Sewerage Pipe line:-
- GHMC Community Hall at Srinivas Nagar in khairatabad (H,No- 6-1-507/4/to H No-6-1-507/C/62)
- Andhra Galli in Khairatabad, (H,No-6-1-507/6/1 to H, No-6-1-507/A)
- New CIB Quarters in khairatabad : (H No- 6-1-475 to 6-1-486)

In view of the above, I request look into the matter personally and issue necessary instructions to the concerned department which benefits the common people of the division.

Thanking you

Yours sincerely
MANNE GOVARDHAN REDDY
(BRS Party khairatabad Constituency incharge)

Ph: 040-23546068 Cell : 9866087878, 9849056665 Email: mgr.trs@gmail.com twitter: @manne_GOVARDAN
Road No. 12, Banjara Hills, MLA Colony, Hyd-34. T.S

● "సమస్యలపై సమరం"లో భాగంగా అధికారులతో భేటీ

**హైదరాబాద్, ఖైరతాబాద్:** ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో నెలకొన్న తాగునీరు, సీవరేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ మన్నె గోవర్ధన్ రెడ్డి (ఎంజీఆర్) జలమండలి అధికారులను కలిశారు. "సమస్యలపై సమరం" కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్‌లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) ప్రధాన కార్యాలయంలో ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, సీజీఎం ప్రభు గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సీవరేజ్ సమస్య తీవ్ర రూపం దాల్చిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ కమిటీ హాల్ నుంచి శ్రీనివాస్ నగర్, బీజేఆర్ నగర్ వరకు, ఆంధ్ర గల్లీ, న్యూ సీబీఐ క్వార్టర్స్, ఖైరతాబాద్ ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజల దైనందిన జీవితాన్ని ప్రభావితం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక ప్రాంతాల్లో వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన సీజీఎంను కోరారు. ఎంజీఆర్ వినతిపై సీజీఎం ప్రభు గారు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఎంజీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గజ్జల ఆనంద్, శ్యామ్ గౌడ్, బిట్ల శ్రీనివాస్, శ్రీనివాస్, షౌరిరాజ్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యం చేస్తే చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తాం-డాక్టర్ వసంత్ కుమార్



**హైదరాబాద్, ఆగస్టు 29(భవిష్యత్ ప్రజాపాలన):** జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ క్లబ్ లోకి దౌర్జన్యంగా ప్రవేశించిన సస్పెండ్ చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని గత పదకొండు నెలల క్రింద ఎన్నిక కాబడిన అధ్యక్షులు డాక్టర్ వసంత్ కుమార్ తెలియజేశారు. దౌర్జన్యం చేయడమే కాకుండా మేమే అధ్యక్షులు,కార్య దర్శులం అంటూ కార్యాలయంలో కూర్చున్న సదరు మాజీ సభ్యులను గతంలోనే అవినీతి ఆరోపణలపై అత్యున్నత జనరల్ బాడీ మీటింగ్ ని ఏర్పాటుచేసి సభ్యుల ఆమోదం మేరకే సస్పెండ్ చేశామని అన్నారు.వారు తిరిగి దౌర్జన్యంగా క్లబ్ లోకి ప్రవేశించి క్లబ్ సీనియర్ ఉద్యోగులను ఇబ్బంది పెట్టడమే కాకుండా క్లబ్ ప్రతిష్టను దిగజార్చే పని చేశారని అన్నారు.వారు తీసుకువచ్చిన నోటీసులలోని మేజిస్ట్రేట్ మూడు,నాలుగు లైన్లను ఉపయోగించుకొని ఈ విధంగా దౌర్జన్యానికి దిగడం వారికి తగదు అన్నారు.అదే నోటీసులలోనే ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు అన్న విషయం వారు గమనించినట్టు లేదు అని అన్నారు.వెంటనే తాము చట్ట పరంగా పోలీసులను ఆశ్రయించడమే కాకుండా కోర్టును కూడా ఆశ్రయించనున్నామని అన్నారు.

# వర్షాకాలం నేపథ్యంలో రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల పరిస్థితి, వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యలు, ప్రభుత్వ హాస్పిటళ్ల సంసిద్ధత

## ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకీరాల ఉద్రాసీన్ ఆగస్టు 29:** రాష్ట్రంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, టైఫాయిడ్, డయేరియా తదితర సీజనల్ వ్యాధుల ప్రస్తుత పరిస్థితి, గత ఏడాదితో పోలిస్తే నమోదైన కేసులు, జిల్లాల వారీగా పరిస్థితి, ఫీవర్ సర్వేలు, దోమల నివారణ చర్యలు, ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల పనితీరు తదితర అంశాలను అధికారులు మంత్రికి వివరించారు. 2026 జనవరి 1 నుంచి ఆగస్టు 27 వరకు రాష్ట్రంలో నమోదైన సీజనల్ వ్యాధుల కేసులను



గత ఏడాది ఇదే కాలంతో పోల్చగా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, అక్యూట్ డయేరియల్ డిసీజ్, డిసెంట్రీ కేసులు తగ్గినట్లు అధికారులు తెలిపారు. అయితే, టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగినట్లు వివరించారు. కేసులు పెరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. వ్యాధులు ప్రబలిన తర్వాత చికిత్స అందించడం కంటే అవి వ్యాప్తి చెందకుండా ముందుగానే అరికట్టడం ఆరోగ్యశాఖ ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. అన్ని జిల్లాల ఆరోగ్య యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పనిచేస్తూ, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కొన్ని జిల్లాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధుల కేసులు పెరుగుతున్నందున ఆయా జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత పెంచాలని మంత్రి ఆదేశించారు. అధిక ప్రమాద ప్రాంతాలు, గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లు, నిర్మాణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉన్నతాధికారులు ఆయా జిల్లాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని మంత్రి సూచించారు. సర్వేలో గుర్తించిన ప్రతి జ్వరం కేసును పర్యవేక్షిస్తూ, అవసరమైన వారికి సకాలంలో పరీక్షలు, వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ హాస్పిటల్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని, మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు, అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సాధారణ జ్వరం, డెంగ్యూ, మలేరియా లేదా ఇతర సీజనల్ వ్యాధుల లక్షణాలతో వచ్చే ప్రతి వ్యక్తికి ఆలస్యం లేకుండా పరీక్షలు నిర్వహించి తక్షణ చికిత్స అందించాలని ఆదేశించారు. ఢిల్లీ, మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా/స్వైన్ ఫ్లూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఐఎల్ఐ (ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇల్‌నెస్) కేసుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్‌లో నమోదవుతున్న ఐఎల్ఐ కేసుల వివరాలను ప్రతిరోజూ



పర్యవేక్షించాలని, వాటిపై వారానికి ఒకసారి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల పరీక్షలు నిర్వహించేందుకు రీఏజెంట్స్ సిద్ధంగా ఉన్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పరిస్థితి పూర్తిగా నియంత్రణలోనే ఉందని అధికారులు మంత్రికి వివరించారు. మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న 'డ్రై డే' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్, ప్రత్యేక ఫీవర్ సర్వేలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లు, నిర్మాణ ప్రాంతాలు, అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మున్సిపల్, పంచాయతీరాజ్, విద్య, మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ తదితర శాఖలతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి భద్రత, దోమల నియంత్రణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు పూర్తిస్థాయిలో పనిచేస్తూ, ఎక్కడైనా వ్యాధుల క్లస్టర్లు ఏర్పడితే వాటిని వెంటనే గుర్తించి స్పందించి వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన మందులు, యాంటీ మలేరియల్ మందులు, లార్విసైడ్లు, ఇన్సెక్టిసైడ్లు, మలేరియా ర్యాపిడ్ డయాగ్నస్టిక్ కిట్లు, డెంగ్యూ, చికున్‌గున్యా పరీక్షా కిట్లు తదితర లాజిస్టిక్స్ అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ హాస్పిటళ్లలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. సీజనల్ కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతి కేసును అత్యంత అప్రమత్తంగా పర్యవేక్షిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం, దోమల నివారణ చర్యల్లో భాగస్వాములు కావాలని సూచించారు. జ్వరం లేదా ఇతర సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ హాస్పిటల్‌ను సంప్రదించి వైద్యుల సలహా మేరకు పరీక్షలు, చికిత్స పొందాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు ఎన్ని రకాలు, అవి ఏవి.. రక్షణకు ఏం చేయాలి..?

ఇంట్లో లేదా పరిసరాల్లో దోమ కనిపిస్తే అది సాధారణ దోమగానే అనిపిస్తుంది. కానీ అన్ని దోమలు ఒకే రకమైన వ్యాధులను వ్యాప్తి చేయవు. కొన్ని దోమలు డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వైరల్ వ్యాధులకు కారణమవుతుండగా.. మరికొన్ని మలేరియా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. దోమలు ఎప్పుడు కుడతాయి, ఎక్కడ పెరుగుతాయి, వాటి నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో తెలుసుకోవడం ద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధుల ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1897లో దోమలే మలేరియాను వ్యాప్తి చేస్తాయని నిరూపించిన బ్రిటిష్ వైద్యుడి పరిశోధనను గుర్తుచేసుకునేందుకు ఈ రోజును పాటిస్తారు. ఆ పరిశోధన మలేరియాపై అవగాహనను మార్చడమే కాకుండా.. దోమలు వ్యాధులను వ్యాప్తి చేసే ప్రధాన వాహకాలుగా ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకోవడానికి దోహదపడింది. ప్రపంచవ్యాప్తంగా 3,500కు పైగా దోమల జాతులను గుర్తించారు. అయితే వీటిలో కొద్ది జాతులు మాత్రమే మనుషుల్లో వ్యాధులకు కారణమయ్యే వైరస్‌లు, పరాన్నజీవులు లేదా ఇతర వ్యాధికారకాలను వ్యాప్తి చేస్తాయి. భారత్‌లో ప్రజారోగ్య పరంగా ముఖ్యంగా మూడు రకాల దోమల సమూహాలు కీలకంగా ఉన్నాయి. అవి ఏడిస్, అనోఫిలిస్,



క్యూలెక్స్. ఇవి వ్యాప్తి చేసే వ్యాధులతోపాటు.. పెరిగే ప్రదేశాలు, మనుషులను కుట్టే సమయాల్లో కూడా తేడాలు ఉంటాయి. కీటకాల నివారణ నేర్చుకోవడం

**ఏడిస్ ఈజిప్టై దోమలు..**


భారత్‌లోని నగర ప్రాంతాల్లో డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల వ్యాప్తిలో ఏడిస్ ఈజిప్టై దోమలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ దోమలు ఎల్లో ఫీవర్, జికా వంటి వ్యాధులను కూడా వ్యాప్తి చేస్తున్నాయి. మనుషులు నివసించే ప్రాంతాల్లో సులభంగా జీవించగలగడం ఏడిస్ దోమలను నియంత్రించడం కష్టతరం చేస్తుంది. ఈ దోమలు పెద్ద మొత్తంలో నీరు అవసరం లేకుండానే చిన్నచిన్న నీటి నిల్వల్లో గుడ్లు పెడతాయి. ఇంటి చుట్టుపక్కల ఉన్న పాత టైర్లు, పూల కుండీలు, కూలర్లు, బకెట్లు, ఇతర నీరు నిల్వ ఉండే వస్తువుల్లో కూడా ఇవి పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం ఏడిస్ దోమల నియంత్రణలో ముఖ్యమైన చర్యగా చెబుతారు. ఏడిస్ దోమలకు మరో ప్రత్యేకత ఉంది. ఇవి ప్రధానంగా పగటి సమయంలో మనుషులను కుడతాయి. ముఖ్యంగా ఉదయం వేళల్లో, సూర్యాస్తమయం ముందు వీటి కాటు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల దోమల నుంచి రక్షణ అంటే కేవలం రాత్రి పడుకునే సమయంలో తీసుకునే జాగ్రత్తలకు మాత్రమే పరిమితం కాకూడదు. పగటి సమయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఆడ అనోఫిలిస్ దోమ..**

డెంగ్యూ ప్రపంచవ్యాప్తంగా ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల నుంచి 40 కోట్ల వరకు డెంగ్యూ ఇన్ఫెక్షన్లు సంభవించే అవకాశం ఉంది. అయితే వీటిలో చాలా ఇన్ఫెక్షన్లు స్వల్ప లక్షణాలతో లేదా ఎలాంటి లక్షణాలు లేకుండానే ఉంటాయి. మలేరియాతో సంబంధం ఉన్న ప్రధాన దోమల సమూహం అనోఫిలిస్. డెంగ్యూ, చికున్‌గున్యా వైరస్‌ల వల్ల వస్తే.. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల వస్తుంది. మలేరియా సోకిన ఆడ అనోఫిలిస్ దోమ మనిషిని కుట్టినప్పుడు ఈ పరాన్నజీవి రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తుంది. మలేరియా ఉన్న వ్యక్తిని కుట్టినప్పుడు దోమలోకి కూడా పరాన్నజీవి చేరుతుంది. అనంతరం ఆ పరాన్నజీవి దోమలో అభివృద్ధి చెంది.. అదే దోమ మరో వ్యక్తిని కుట్టినప్పుడు వ్యక్తులకు వ్యాపిస్తుంది. భారత్‌లో మలేరియాను వ్యాప్తి చేయగలిగే అనోఫిలిస్ జాతులు అనేకం ఉన్నాయి.వాటిలో అనోఫిలిస్ స్టీఫెన్సీ ముఖ్యమైనది. ఇది పట్టణ ప్రాంతాలకు కూడా అనుకూలంగా ఉంటుందని, నగరాల్లో మలేరియా వ్యాప్తితో సంబంధం ఉంటుందని గుర్తించారు.

# అలర్జీలను తగ్గించే కొత్త ఔషధం.. యూఎస్ఎఫ్‌డీఏ అనుమతి..

అలర్జీ కారణంగా ముక్కు దిబ్బడ, తుమ్ములు, ముక్కు కారడం వంటి సమస్యలతో బాధపడేవారికి ఉపయోగపడే జనరిక్ నాసల్ స్ప్రేకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ఎఫ్‌డీఏ) అనుమతి లభించింది. ఫ్లూటికాసోన్ ప్రొపియోనేట్ నాసల్ స్ప్రే 0.05 మిల్లీగ్రాములు/స్ప్రే మోతాదుకు ఈ ఆమోదం లభించినట్లు గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ వెల్లడించింది. రినైటిస్ చికిత్స కోసం ఉపయోగించే ఈ జనరిక్ నాసల్ స్ప్రేకు అమెరికా ఆరోగ్య నియంత్రణ సంస్థ నుంచి అనుమతి లభించడం ద్వారా గ్లెన్‌మార్క్ అమెరికా మార్కెట్లో తన శ్వాసకోశ చికిత్సల విభాగాన్ని మరింత విస్తరించే అవకాశం ఏర్పడింది. కంపెనీ



నియంత్రణ సంస్థకు సమర్పించిన సమాచారంలో ఈ విషయాన్ని వెల్లడించింది. గ్లెన్‌మార్క్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఫ్లూటికాసోన్ ప్రొపియోనేట్ నాసల్ స్ప్రే అమెరికాలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఫ్లోనేజ్ నాసల్ స్ప్రేకు బయో ఈక్వివలెంట్, థెరప్యూటికల్లీ ఈక్వివలెంట్‌గా ఉంటుంది. ఫ్లోనేజ్ నాసల్ స్ప్రేను హేలియన్ యూఎస్ హోల్డింగ్స్ ఎల్ఎల్‌సీ మార్కెట్ చేస్తోంది. కొత్త జనరిక్ ఉత్పత్తిని అమెరికాలో గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ ఇంక్., యూఎస్ఏ ద్వారా పంపిణీ చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. మందుల ధరలు పోల్చండి

**ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..**

అలర్జిక్ రినైటిస్‌లో ముక్కు లోపలి భాగంలో వాపు, ముక్కు కారడం, తుమ్ములు, ముక్కు దిబ్బడ, దురద వంటి లక్షణాలు కనిపిస్తాయి. పుప్పొడి, దుమ్ము, కొన్ని అలర్జెన్లకు శరీరం అతిగా స్పందించడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ముక్కు ద్వారా ఉపయోగించే కొన్ని కార్టికోస్టెరాయిడ్ స్ప్రేలు లక్షణాలను నియంత్రించడంలో సహాయపడతాయి.అమెరికా మార్కెట్లో శ్వాసకోశ చికిత్సలకు సంబంధించిన ఉత్పత్తుల విభాగాన్ని విస్తరించడంలో ఈ ఆమోదం మరో ముందడుగు అని కంపెనీ నార్త్ అమెరికా విభాగం ప్రతినిధి తెలిపారు. ఈ రంగంలో కంపెనీ ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న పునాదిని మరింత బలోపేతం చేసేందుకు ఈ ఉత్పత్తి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన 12నెలల కాలానికి సంబంధించిన ఐక్యూవీఐఏ విక్రయాల డేటాను ఉటంకిస్తూ కంపెనీ మరో వివరాన్ని వెల్లడించింది. అమెరికా మార్కెట్లో ఫ్లోనేజ్ నాసల్ స్ప్రే విక్రయాలు సుమారు 295.2 మిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్నాయని తెలిపింది.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# కలెక్టరేట్ ముట్టడిస్తాం



- 22ఏ తొలగించేదాకా అక్కడే వంటావార్పు
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు హెచ్చరిక
- పటాన్ చెరులోనే లక్ష ఇళ్లు, 50 వేల ఎకరాలు 22ఏ లో పెట్టడం దారుణం
- ఒక్క పటాన్ చెరు లోనే 50 వేల ఎకరాలు, లక్ష ఇండ్లను 22ఏ లో పెట్టి పేద, మధ్యతరగతి ప్రజల కష్టార్జితాన్ని రేవంత్ ప్రభుత్వం కబ్జా చేస్తోంది
- రేవంత్ రెడ్డి, పొంగులేటి ఆస్తులు మాత్రం రాత్రికి రాత్రే జాబితా నుంచి ఎలా తీశారు?
- అప్లికేషన్ లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఆస్తులు ఎలా తొలగించారు
- ఆస్తులు 22ఏ లో పెట్టి, 30-40 ఏళ్లుగా ఉంటున్న వారిని కబ్జాదారులు అంటారా..
- 98% జాబితా నుంచి తీశామని బొంకులేటి మళ్లీ బొంకుతున్నారు
- రేవంత్ రెడ్డికి సంబంధం లేకపోతే పొంగులేటిని



వెంటనే బర్తరఫ్ చేయాలి

- వారం రోజుల్లో 22ఏ సమస్య పరిష్కరించకపోతే సంగారెడ్డి కలెక్టరేట్ ముట్టడి
- రెవెన్యూ మంత్రి పొంగులేటి కాదు.. ఆయన ప్రజలను లూటీ చేసే పొంగులూటి
- 98% జాబితా నుంచి తీశామని ఆ బొంకులేటి మళ్లీ బొంకుతున్నారు
- ఈ 22ఏ దందాతో రేవంత్ రెడ్డికి సంబంధం లేకపోతే మంత్రి పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలి

**పటాన్ చెరు:ఆగస్టు29** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం జరిగిన 22ఏ భూముల బాధితుల సమావేశానికి బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, 22ఏ బాధిత కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశంలో బాధితులు తమ ఆవేదనను హరీశ్ రావు దృష్టికి తీసుకువచ్చారు. దశాబ్దాలుగా ఉంటున్న ఇళ్లను కూలగొడుతున్నారని, రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయని, లంచాలు ఇవ్వాలని ఎమ్మార్వోలు బెదిరిస్తున్నారని వాపోయారు.

సింఫోని కాలనీ, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన బాధితుల కన్నీటి గోసను విన్న హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటిల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. మా మీద వ్యక్తిగతంగా ఎన్ని కుట్రలు చేసినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల కోసం పోరాడే శక్తిని భగవంతుడు మాకు ఇచ్చాడనీ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇవే దౌర్జన్యాలు చూశాం. అయినా కేసీఆర్ నాయకత్వంలో పోరాడి తెలంగాణ సాధించుకున్నాం అన్నారు. ఈ రోజు 22ఏ బాధితుల కన్నీళ్లు చూస్తుంటే ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థమవుతోందనీ తెలిపారు.

పిచ్చోడి చేతిలో రాయిలాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తయారైందనీ చెప్పారు. 1980లో లేఅవుట్ చేసి, 46 ఏళ్లుగా కాలనీల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తుంటే ఇప్పుడు వాటిని నిషేధిత జాబితాలో పెట్టి పిల్లల పెళ్లిళ్లు, చదువులు ఆపేస్తున్నారు. బ్యాంక్ లోన్లు రాకుండా చేస్తున్నారనీ అన్నారు. ఇల్లంటే ఒక మనిషి జీవితకాల కల, పైసా పైసా కూడబెట్టుకుని ఇల్లు కట్టుకుంటే, రాత్రికి రాత్రి నిషేధిత జాబితాలో పెట్టి మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. హుడా పర్మిషన్లు, మున్సిపల్ పర్మిషన్లు, కరెంట్, నల్లా కనెక్షన్లు ఇచ్చి ప్రాపర్టీ టాక్స్‌లు వసూలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మీ ఆస్తులు 22ఏ లో ఉన్నాయని ఇళ్లను కూల్చేయడం దుర్మార్గం అన్నారు. ఒక ఎమ్మార్వో ఏకంగా రెండు కోట్ల రూపాయలు లంచం అడిగాడని, హైకోర్టు అక్షింతలు వేసినా పట్టించుకోకుండా ఇల్లు కూలగొట్టి తనను రోడ్డున పడేశారని ఇక్కడ ఓ బాధితుడు కన్నీరుమున్నీరుగా చెబుతుంటే ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్లైనా లేదా అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో రాష్ట్రాన్ని పెట్టి రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి చోద్యం చూస్తున్నారా, రేవంత్ పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఏమాత్రం రక్షణ లేదు అన్నారు.



గుమ్మడిదలలో 12,432 ఎకరాలు, అమీన్‌పూర్‌లో 3,200 ఎకరాలు, రామచంద్రాపురంలో 8,300 ఎకరాలు, పటాన్ చెరులో 12,300 ఎకరాలు, జిన్నారంలో 13,900 ఎకరాలు ఇలా మొత్తం ఐదు మండలాల్లో కలిపి 50,565 ఎకరాల ప్రజల భూములను నిషేధిత జాబితాలో



పెట్టారనీ తెలిపారు. పటాన్ చెరు అంటేనే మధ్యతరగతి, పేద ప్రజలు, చిరుద్యోగులు ఉండే ప్రాంతం అన్నారు. ఈ దుర్మార్గం కేవలం పటాన్ చెరుకే పరిమితం కాలేదు, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కుత్బుల్లాపూర్, మలక్ పేట, ఉప్పల్ ఇలా హైదరాబాద్ చుట్టుపక్కల ఏ ప్రాంతానికి వెళ్లినా లక్షల ఆస్తులను 22ఏ లో



పెట్టారనీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ నిషేధిత జాబితాలోనే పడ్డాయి. ఆ విషయం నేను బయటపెట్టగానే, ఎలాంటి అప్లికేషన్ లేకుండా, రాత్రికి రాత్రే వాళ్ళ ఇళ్లను జాబితా నుంచి ఎలా తొలగించారు అన్నారు. మీకు అధికార బలంతో ఆస్తులను కాపాడుకునే ప్రత్యేక చట్టం ఉందా, అప్లికేషన్ పెట్టకుండా మీ ఆస్తులను ఎలా తీశారో అదే విధంగా లక్షలాది మంది సామాన్యుల ఆస్తులను ఎందుకు 22ఏ నుంచి తీయడం లేదో రేవంత్ రెడ్డి, పొంగులేటి సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. మీ తప్పులను సరిదిద్దుకుని ప్రజలను క్షమాపణ అడగాల్సింది పోయి బాధితులను, 30 ఏళ్లుగా నివసిస్తున్న వారిని ముఖ్యమంత్రి కబ్జాదారులు అనడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి కాదు, ఆయన ప్రజలను లూటీ చేసే పొంగులూటి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల పక్షాన సంగారెడ్డి కలెక్టర్‌ను హెచ్చరిస్తున్నాను. వారం రోజుల లోపల స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 50 వేల ఎకరాల నిషేధిత జాబితాను మీకు పంపిస్తారు. వారం రోజుల్లోగా ఆ భూములను, ఇళ్లను 22ఏ నుంచి బేషరతుగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేదంటే 50 వేల ఎకరాల రైతులు, లక్షల ఇండ్ల వాసులను కలుపుకుని, ఎమ్మెల్యే, నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం అన్నారు. వంటావార్పు చేసి, నిషేధిత జాబితా నుంచి ఆస్తులను తొలగించేదాకా అక్కడే బైఠాయిస్తామని హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించాలి

- ఎస్ఐఆర్‌పై డివిజన్ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జ్‌లకు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ దిశానిర్దేశం

**యూసుఫ్‌గూడ:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై డివిజన్ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జ్‌లతో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ సమావేశం నిర్వహించారు. యూసుఫ్‌గూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియపై డివిజన్ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జ్‌లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో



సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల నుంచి వచ్చే సమస్యలను వెంటనే గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేలా ప్రతి డివిజన్ అధ్యక్షుడు, బూత్ ఇన్‌చార్జ్ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

## రాఖీ బంధం... అనురాగ బంధం!
## చింతపల్లిలో ఘనంగా రాఖీ పౌర్ణమి



- కట్టేది రాఖీ కాదు... జన్మజన్మల అనుబంధం - అక్కాచెల్లెళ్ళ ఆత్మీయ వేడుక

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య:** దేవరకొండ రాఖీ పౌర్ణమి సందర్భంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చింతపల్లిలో రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. అక్క చెల్లెల్లు రాఖీ కడుతున్న దృశ్యాలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి వాస్తవానికి అక్క తమ్ముళ్లకు లేదా అన్నకు కట్టడం అలేదు సంప్రదాయం కానీ ఇక్కడున్న చిన్నారులు అక్కకి చెల్లీ చెల్లికి అక్క రాఖీలు కట్టుకున్నారు మరో దృశ్యంల అక్కా చెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి, నుదుట తిలకం దిద్ది, మిఠాయిలు తినిపించి ఆనందంగా గడిపారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక అయిన ఈ పండుగను కుటుంబ సభ్యులంతా కలిసి ఆత్మీయంగా జరుపుకున్నారు. సోదరులు తమ సోదరీమణులను జీవితాంతం కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాట



ఇచ్చారు. గ్రామంలో ఎక్కడ చూసినా రాఖీ పండుగ శోభ సంతరించుకుంది.

## పెసరిజ్జా

పెసర్లను శుభ్రంగా కడిగి ముందు రోజు రాత్రి నీళ్లలో నానబెట్టుకోవాలి. తెల్లవారాక మిక్సీలో వేసి మన ఇష్టాన్ని బట్టి బరకగా లేదా మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. పిండికి సరిపడినంత ఉప్పు వేసి, కొద్దిగా చిల్లీ ఫ్లేక్స్, అరస్పూను ఈనోసోడా కూడా కలపాలి.

**పెసరిజ్జా**

కావలసిన పదార్థాలు

పెసర్లు: ఒక కప్పు
చిల్లీ ఫ్లేక్స్: అరస్పూను
ఈనోసోడా: ఒక ప్యాకెట్
టమాటా సాస్: టేబుల్ స్పూన్
క్యాప్సికం: రెండు
ఉల్లిపాయలు: రెండు
నెయ్యి: స్పూను
చీజ్: ఒక పెద్ద ముక్క
ఆరిగానో: పావు స్పూను
ఉప్పు: తగినంత

**తయారు చేసే విధానం**

పెసర్లను శుభ్రంగా కడిగి ముందు రోజు రాత్రి నీళ్లలో నానబెట్టుకోవాలి. తెల్లవారాక మిక్సీలో వేసి మన ఇష్టాన్ని బట్టి బరకగా లేదా మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. పిండికి సరిపడినంత ఉప్పు వేసి, కొద్దిగా చిల్లీ ఫ్లేక్స్, అరస్పూను ఈనోసోడా కూడా కలపాలి. గుండ్రంగా పల్చగా ఉండే మూడు నాలుగు చిన్న చిన్న ప్లేట్లను తీసుకొని దానికి కొద్దిగా నెయ్యి రాసి పెసర పిండిని సమానంగా పరుచుకునేలా వేయాలి. వీటిని ఆవిరి మీద ఉడికించాలి. తీసిన తర్వాత దాని మీద టమాటా సాస్ పూయాలి. ఉల్లిపాయలు, క్యాప్సికంను సన్నగా తరుక్కొని దీని మీద చల్లాలి. చీజ్‌ను కూడా తురిమి ఈ ఉడికించిన వాటి మీద వేయాలి. తర్వాత మైక్రోవేవ్ లేదా ఎయిర్ ఫ్రైయర్‌లో పెట్టాలి. కొద్దిసేపు ఉంచితే చీజ్ కరిగిపోతుంది. ఇవేవీ లేకపోయినా పెనం మీద మనం ఈ పెరస పిజ్జాలను కొద్దిగా నెయ్యిరాసి వేడి చేసినా చీజ్ కరుగుతుంది. చివర్లో ఆరిగానో, చిల్లీ ఫ్లేక్స్‌లాంటివి చల్లుకుని ముక్కలుగా కట్ చేసుకుంటే... పెసర్లతో ఆరోగ్యకరంగా పిజ్జా రుచిని తలపించేలా పెసరిజ్జా లేదా పెసర పిజ్జాను ఆరగించొచ్చు.

## చోరీలకు పాల్పడుతున్న
## వ్యక్తి అరెస్ట్



- పలు ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకున్న నిందితుడి అరెస్ట్.. చోరీ కేసులను ఛేదించిన శంకర్‌పల్లి పోలీసులు

**శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్**

**శంకర్‌పల్లి, ఆగస్టు 29, చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి, భానూర్, గచ్చిబౌలి, పరిగి తదితర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని శంకర్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఏ3గా ఉన్న విశాల్ భగవత్ పిండే, ఏ4గా ఉన్న కృష్ణ దండేకర్ బోస్ పరారీలో ఉండగా, వారి సహచరుడైన మహారాష్ట్రకు చెందిన మహ్మద్ అనే వ్యక్తిని ఈ నెల 16న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం ఈ రోజు ఉదయం 8.30 గంటల సమయంలో శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, పలు చోరీలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి 11 చోరీ కేసులకు సంబంధించిన నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు మిగిలిన నిందితులను కూడా ప్రత్యేక బృందాలతో గాలిస్తూ, చోరీలకు సంబంధించిన మరిన్ని వివరాలను సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నిర్వర్తించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ల పనితీరులో మార్పు తప్పనిసరి

- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పే విధానాన్ని సహించేది లేదు
- పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
- రెవెన్యూ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరగాలి
- ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 29 :** తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ల పనితీరులో తప్పనిసరిగా స్పష్టమైన మార్పు కనిపించాలని, ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పే విధానానికి స్వస్తి పలకాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూములకు సంబంధించిన ప్రతి దరఖాస్తును సానుకూల దృక్పథంతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని మంత్రి స్పష్టం చేశారు. చట్టంలోని నిబంధనలను పాటిస్తూనే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని, రెవెన్యూ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా అధికారులు పనిచేయాలని అన్నారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే, గృహ నిర్మాణ శాఖల సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు.

**45 దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచడంపై వివరణ**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు తహసీల్దార్ లాగిన్‌లో భూములకు సంబంధించిన 45 దరఖాస్తులు ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉండటాన్ని మంత్రి ప్రస్తావించారు. ఈ విషయంపై సంబంధిత తహసీల్దార్‌ను వివరణ కోరాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత వాటిని రోజుల తరబడి పెండింగ్‌లో ఉంచడం సరికాదని, ప్రతి దరఖాస్తుపై అధికారులు బాధ్యత తీసుకుని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు.

**ప్రజలను ఇబ్బంది పెట్టే విధానాలకు చోటు లేదు**

తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు తమ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను సేవా దృక్పథంతో పరిష్కరించాలని మంత్రి అన్నారు. అవసరం లేని పత్రాలు, ప్రక్రియల పేరుతో ప్రజలను తిప్పుకోవడం, చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి కూడా రోజుల తరబడి వేచి ఉండేలా చేయడం వంటి విధానాలను నివారించాలని స్పష్టం చేశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. ప్రజల సమస్యలను పరిష్కరించాలి.. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చిన వ్యక్తి సంతృప్తితో తిరిగి వెళ్లేలా చూడాలి అని మంత్రి సూచించారు.

**రీ-సర్వేలోనూ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ**

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడత చేపట్టిన రీ-సర్వేకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. డిసెంబర్‌లో రెండో విడత రీ-సర్వే చేపట్టేందుకు ఇప్పటి నుంచే అధికారులు సిద్ధం కావాలని సూచించారు. తొలి విడతలో రీ-సర్వే చేపడుతున్న 70గ్రామాల్లో సర్వేను పారదర్శకంగా నిర్వహించి గ్రామ సరిహద్దులను పక్కాగా నిర్ధారించాలని ఆదేశించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు క్షేత్రస్థాయిలో రీ-సర్వేను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని, ఆర్డీవోలు, తహసీల్దార్లు కూడా గ్రామసభలకు హాజరై పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. సర్వే నిర్వహించిన రోజే భూ రికార్డులను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, సర్వేయర్ల కొరత ఉన్న ప్రాంతాల్లో అవసరమైతే పక్క మండలాల నుంచి సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని అన్నారు. విధులకు హాజరుకాని లైసెన్స్ సర్వేయర్లపై చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు.



**ఇందిరమ్మ ఇళ్ల సమస్యలు 15 రోజుల్లో పరిష్కరించాలి**

ఇందిరమ్మ ఇళ్ల తొలి విడతలో ఉన్న ఎల్-1, ఎల్-2, ఎల్-3 సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 15 రోజుల్లో ఎల్-3 సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. మొదటి విడతలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను దసరాలోపు పూర్తి చేయాలని, గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో వివిధ దశల్లో నిలిచిపోయిన నిర్మాణాలను గుర్తించి 15 రోజుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అన్ని పన్నులు, రవాణా చార్జీలు కలుపుకొని రూ.230కే సిమెంట్ బస్తా అందించేలా సిమెంట్ కంపెనీలతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇళ్లకు సమీపంలో ఎక్కడ ఇసుక లభిస్తే అక్కడి నుంచి అందించేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్గొండ పట్టణంలో ఇందిరమ్మ టవర్స్ కింద 500 గృహాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఇంటి పట్టాల పంపిణీ వేగవంతం చేయాలి**

గతంలో ఇంటి పట్టాల కోసం భూములను గుర్తించినప్పటికీ ఇంకా పంపిణీ చేయని వాటిని వెంటనే గుర్తించి జాబితా రూపొందించాలని, అర్హులైన లబ్ధిదారులకు పట్టాల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన సమస్యలను కూడా చట్టానికి లోబడి శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలకు పరిష్కారం చూపడమే రెవెన్యూ అధికారుల ప్రధాన బాధ్యతగా ఉండాలని అన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# హైదరాబాద్‌లో నైట్ షిఫ్ట్ బస్ సర్వీసులు సెప్టెంబర్ 1 నుంచి ఈ 6 రూట్లలో అందుబాటులోకి

హైదరాబాద్: హైదరాబాద్‌లో అర్ధరాత్రి వేళ ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా సెప్టెంబర్ 1 నుంచి రాత్రిపూట ప్రజా రవాణా సేవలు ప్రారంభం కానున్నాయని గ్రేటర్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ సేవలు 6 మార్గాల్లో నడుస్తాయని, ఏవైనా సందేహాలు ఉంటే ప్రజలు 99592 26160 నంబర్‌ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. 1. రూట్ నంబర్ 222ూ (కోఠి నుంచి పటాన్‌చెరు వరకు) :ఈ మార్గంలో మొత్తం 4 బస్సులు ముషీరాబాద్, మియాపూర్-2 డిపోల నుంచి రెండేసి చొప్పున నడుస్తాయి. అబిడ్స్, లక్డీకాపూల్, కేర్ హాస్పిటల్, అన్నపూర్ణ, ఉషా కిరణ్, గుట్టల బేగంపేట, కొండాపూర్ క్రాస్‌రోడ్స్, హాఫీజ్‌పేట్, లింగంపల్లి, రామచంద్రాపురం, బీరంగూడ, పటాన్‌చెరు ప్రాంతాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. కోఠి నుంచి మొదటి బస్సు రాత్రి 11:40 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 4:30 గంటలకు బయలుదేరుతాయి. (ప్రతి 45 నిమిషాలకు ఒక బస్సు)పటాన్‌చెరు నుంచి మొదటి బస్సు రాత్రి 11:00 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 4:55 గంటలకు బయలుదేరుతాయి. (ప్రతి 45 నిమిషాలకు ఒక బస్సు)2. రూట్ నంబర్ 218 (అఫ్జల్‌గంజ్ నుంచి పటాన్‌చెరు) :సీబీఎస్, కోఠి, లక్డీకాపూల్, ఎస్సార్‌నగర్, వై.జంక్షన్, కేపీహెచ్‌బీ, మియాపూర్, లింగంపల్లి, రామచంద్రాపురం మీదుగాబస్సులు: 2 (కాచిగూడ డిపో: 1, మియాపూర్-2 డిపో:



1)అఫ్జల్‌గంజ్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:05 గంటలకు (ప్రతి 1 గంట 10 నిమిషాలకు ఒకటి)పటాన్‌చెరు నుంచి : మొదటి బస్సు రాత్రి 11:20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:15 గంటలకు (ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒకటి)3. రూట్ నంబర్ 219 (సికింద్రాబాద్ నుంచి పటాన్‌చెరు) :ప్యారడైజ్, తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, బాలానగర్ క్రాస్‌రోడ్స్, ఐడీపీఎల్, ప్రశాంత్ నగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్?బీ, హైదర్?నగర్, గంగారం, లింగంపల్లి రామచంద్రాపురం మీదుగాబస్సులు : 2 (కంటోన్మెంట్ డిపో: 1, మియాపూర్-2 డిపో నుంచి 1)సికింద్రాబాద్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3 గంటలకు (ప్రతి 1 గంట 10 నిమిషాలకు ఒకటి)పటాన్‌చెరు నుంచి : మొదటి బస్సు రాత్రి 11:25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3 గంటలకు (ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒకటి)4. రూట్ నంబర్ 290ఖ (హయత్ నగర్ నుంచి సికింద్రాబాద్) :భాగ్యలత, పనామా, ఎల్బీనగర్, అల్కాపురి, నాగోల్, నాగోల్ మెట్రో స్టేషన్, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్?జీఆర్ఐ, తార్నాక, ఆలుగడ్డ బావి, రేతి ఫైల్, సికింద్రాబాద్ ఆల్ఫా, జేబీఎస్ మీదుగబస్సులు : 3 (హయత్ నగర్ డిపో నుంచి 2, కంటోన్మెంట్ నుంచి 1).హయత్ నగర్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:00 గంటలకు (ఫ్రీక్వెన్సీ : ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒకటి).సకింద్రాబాద్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:00 గంటలకు (ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒక బస్సు).5. రూట్ నంబర్ 195ఔ (బాచుపల్లి నుంచి వేవ్‌రాక్ వరకు) :నిజాంపేట్, నిజాంపేట్ క్రాస్‌రోడ్స్, జేఎన్?టీయు, హైటెక్ సిటీ, ఈఎస్?ఐసీ, ఇందిరా నగర్, ఇన్ఫోసిస్, ఇన్ఫోటెక్ మీదుగా.బస్సులు: 3 (మియాపూర్-2 డిపో నుంచి).బాచుపల్లి నుంచి : మొదటి బస్సు రాత్రి 9:15 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:10 గంటలకు (ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు).

# తెలంగాణ క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ



రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవి ధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయ కపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్ధిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్ల కలకలం.. నిందితుడి అరెస్ట్



హైదరాబాద్, ఆగస్టు 29: నగరంలోని శామీర్‌పేట్‌లో భారీగా గంజాయి చాక్లెట్లు పట్టుపడటం కలకలం రేపింది. యువత, చిన్నారులే లక్ష్యంగా గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి భారీఎత్తున గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన బైద్‌నాథ్, అతడి భార్య పూజారి కొంతకాలంగా శామీర్‌పేట్‌లో నివసిస్తున్నారు. వారు ఓ పాన్‌షాప్ పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే, అక్రమ మార్గంలో డబ్బు సంపాదించడానికి అలవాటుపడిన వారు.. గంజాయిని చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నారు. పాన్‌షాప్ ముసుగులో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు.. సదరు షాప్‌పై దాడి చేశారు. బైద్‌నాథ్‌ను అరెస్ట్ చేసి 25 కేజీల బరువున్న 5,298 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న అతడి భార్య కోసం గాలిస్తున్నట్టు చెప్పారు. ఈ సంఘటనతో అప్రమత్తమైన పోలీసులు పాఠశాలలు, కాలేజీల వద్ద నిఘా పెంచారు. తల్లిదండ్రులు తమ పిల్లలు కొనుగోలు చేసే ఆహార పదార్థాల జాగ్రత్త వహించాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జనసేన పార్టీ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 29:పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను అణచి వేయాలని చూడటం దుర్మార్గమన్న జనసేనపాలి టెక్నిక్ కళాశాలల భవిష్యత్తును గందరగోళం లోకి నెట్టేస్తున్నారని మండిపాటువిద్యార్థుల జీవితాలతో ఇంకెన్నిసార్లు ఆడుకుంటారని ప్రశ్నరాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జనసేన పార్టీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న పాలి టెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను పోలీసులు, లాఠీఛార్జీలు, అక్రమ అరెస్టులతో అణచి వేయాలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల భవిష్యత్తును తీవ్ర గందరగోళంలోకి నెడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు శవరాజ కీయాలు, పరస్పర నిందారోపణల నాటకాలకు తెరలేపాయని తన ఎక్స్ వేదికగా ధ్వజ మెత్తింది.హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై పదే పదే లాఠీలు



ఝుళిపిస్తూ రోడ్లపైకి ఈడ్చడం ఏంటని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. ఇంకెన్ని సార్లు విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటారని, ఎంతమందిపై కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం తక్షణమే తన నిరంకుశ, మొండి వైఖరిని వీడాలని... విద్యా వ్యవస్థ నాశనమవుతోందనే ప్రజల, విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకోవాలని హితవు పలికింది.ప్రస్తుత తరుణంలో తెలంగాణ యువతకు కావాలిందది నాణ్యమైన సాంకేతిక విద్య, ఆధునిక నైపుణ్యాలు, భవిష్యత్తుకు భరోసానిచ్చే ఉపాధి అవకాశాలే తప్ప ఈ అణచివేతలు కాదని జనసేన స్పష్టం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా ఈ నియంతృత్వ పోకడలను పక్కనపెట్టి విద్యార్థుల గోడును వినాలని డిమాండ్ చేసింది. విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టే ముందు వివేకంతో ఆలోచించి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది.

# సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు

హైదరాబాద్, ఆగస్టు 29:

సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. శనివారం) రాష్ట్ర సచివాలయం లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నా రు. గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ



హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజనర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పూర్తిగా నియంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు.దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణే లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

# తెలంగాణలో క్రాప్ హాలిడే..ఏపీలో క్రాప్ ఫెస్టివల్

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం సాగు నీటి రంగంలో అవలంభిస్తున్న విధానం వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఏపీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండడంతో తెలంగాణలో క్రాప్ హాలిడే కు సిద్ధమవుతుండగా ఏపీలోలో మాత్రం పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ మహబూబ్ నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ నీటిని ఆంధ్రాకు తరలిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలో ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీరును తీసుకునే ధైర్యం చేసేది కాదని వెల్లడించారు. వెలిగొండ టన్నెల్ పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి కాగా దానితో సమానంగా ప్రారంభించిన ఎస్-ఎల్‌బీసీ ఇంకా పూర్తి కాలేదని విమర్శించారు.నికర జలాల నుంచి 11



టీఎంసీ లు వెలిగొండ ద్వారా సాగునీరు తీసుకుంటామని ఏపీ ప్రభుత్వం చెబుతున్నా కానీ, దానికి మించి తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలమూరు రైతుల మీద ప్రేమ ఉంటే వెలిగొండ ప్రాజెక్ట్ కు నికర జలాల నుంచి నీళు తీసుకోకుండా వరద జలల నుంచి మాత్రమే నీళ్లు తీసుకోవాలని ఏపీకి సూచించాలని కోరారు. కాళేశ్వరంలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఎస్‌ఏ మాత్రం క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చిందని గుర్తు చేశారు.

# తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్



హైదరాబాద్, ఆగస్టు 29:తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది.ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు.

# ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్‌పై వేటు.. అసదుద్దీన్‌ను నిలదీసిన రాజాసింగ్

హైదరాబాద్, ఆగస్టు 29:మజ్లిస్ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ ను ంచి బహిష్కరణ అర్ధరాత్రి చర్యల వెనుక కార ణాలు చెప్పాలన్న రాజాసింగ్ అసదుద్దీన్ ఓవైసీ మీడియా ముందు వివరణ ఇవ్వాలని డిమాండ్ ల్యాండ్ వివాదాలు, వ్యక్తిగత ఆరోపణలే కారణ మంటూ ప్రచారం డీప్‌ఫేక్ వీడియోల అం శంపైనా స్పష్టత కోరిన బీజేపీ ఎమ్మెల్యే ఆల్ ఇం డియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించడంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఈ నిర్ణ యం వెనుక ఉన్న అసలు కారణాలను ప్రజల ముందు



ఉంచాలని ఆయన మజ్లిస్ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని డిమాండ్ చేశారు. అర్ధరాత్రి రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరి స్తున్నట్లు మజ్లిస్ పార్టీ ప్రకటించింది. దీనితో పాటు, ఆయన తక్షణమే తన శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆదేశించింది. ఆయనపై ఉన్న కొన్ని వివాదాల కారణం గానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు సంకేతాలిచ్చినప్పటికీ, బహిష్కరణకు గల నిర్దిష్ట కారణాలను మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో రాజాసింగ్ మాట్లాడుతూ, ఈ బహిష్కరణ పాతబస్తీ ప్రజల్లో అనేక సందేహాలను రేకెత్తించిందని అన్నారు. అర్ధరాత్రి వేళ అత్యవసరంగా ఇటువంటి చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఎందుకు తలెత్తాయో పార్టీ నాయకత్వం వివరించాలని ఆయన ప్రశ్నించారు. అసదుద్దీన్ ఓవైసీ జాతీయ మీడియా ముందుకు వచ్చి, ఈ ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. భూవివాదాలు, లైంగిక వేధింపుల అంశాలకు సంబంధించిన ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్నాయని రాజాసింగ్ గుర్తుచేశారు. గతంలో తనను డీప్‌ఫేక్ వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని రహ్మత్ బేగ్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తాజా పరిణామాలకు ఆ ఘటనతో ఏమైనా సంబంధం ఉందా అనే విషయంపై క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆదివారం , ఆగస్టు 30 , 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# ధోనీకి చెన్నై సూపర్ కింగ్స్ బంపరాఫర్!



వాటాల విషయంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో మహేంద్ర సింగ్ ధోనీ విభేదాలు తలెత్తాయని ప్రచారం జరిగింది. సీఎస్‌కేలోని 25 శాతం షేర్లను తనకు అమ్మాలని ధోనీ కోరగా.. ఆ టీమ్ యజమాన్యం నిరాకరించిందని వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకు ఈ వార్తలపై ధోనీ గానీ, సీఎస్‌కే మేనేజ్‌మెంట్ కానీ స్పందించలేదు. దాంతో సీఎస్‌కేకు ధోనీ దూరంగా ఉంటాడనే అభిప్రాయం వ్యక్తమైంది. కానీ ధోనీకి చెన్నై సూపర్ కింగ్స్ బంపరాఫర్ ఇచ్చినట్లు తాజాగా ఓ నివేదిక బయటకు వచ్చింది. సీఎస్‌కే హెడ్ కోచ్‌గా లేదా కన్సల్టెంట్‌గా బాధ్యతలు చేపట్టాలని ధోనీకి ఆఫర్ ఇచ్చినట్లు సదరు రిపోర్ట్ పేర్కొంది. అయితే ఆఫర్‌పై ధోనీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని, దాంతో సీఎస్‌కే మేనేజ్‌మెంట్ వేచి చూస్తుందని తెలుస్తోంది. ధోనీ నుంచి నిర్ణయం వెలువడిన తర్వాత వచ్చే సీజన్‌కు సంబంధించిన ప్రణాళికలను, వేలంలో అనుసరించాల్సిన వ్యూహాలను సిద్దం చేయాలని సీఎస్‌కే నిర్ణయించినట్లు సమాచారం. ఐపీఎల్ 2026 సీజన్‌లోచెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే సాధించి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. గాయం కారణంగా ధోనీ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఐపీఎల్ చరిత్రలోనే ధోనీ ఒక సీజన్ మొత్తం ఆడకపోవడం ఇదే తొలిసారి. అంతేకాకుండా హెడ్ కోచ్‌గా 19 ఏళ్లు సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా జట్టును వీడాడు. 2008లో ఆటగాడిగా జట్టులోకి వచ్చిన ఫ్లెమింగ్.. 2009లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణలో సీఎస్‌కే ఐదు టైటిళ్లు గెలిచింది. అతను తప్పుకోవడంతో సీఎస్‌కే కొత్త కోచ్‌ను ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీఎస్‌కే ఆఫర్‌పై ధోనీ తేల్చిన తర్వాతే కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను మొదలు పెట్టాలనుకుంటుంది. ధోనీ ఏ విషయం చెప్పకపోవడం వల్ల సీఎస్‌కే కార్యకలాపాలన్నీ ఆగిపోయినట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ 2027 సీజన్‌లో ధోనీ ఆటగాడిగా కొనసాగడనే విషయం స్పష్టంగా అర్థమ వుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ధోనీని సీఎస్‌కే అనామక ప్లేయర్‌గా రూ.4 కోట్లకు తీసుకుంది. 2024 నుంచి 2026 వరకు సీఎస్‌కే వరుసగా ప్లే ఆఫ్స్ చేరలేదు. ఈ క్రమంలోనే ధోనీ పర్యవేక్షణలో జట్టును పునర్నిర్మించాలని సీఎస్‌కే యోచిస్తోంది.

# ఒలింపిక్స్‌తోపాటు తర్వాతి టీ20 వరల్డ్ కప్ వరకు కెప్టెన్‌గా ఉంటా...

## • స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్



భారత టీ20 జట్టుకు 2026 వరల్డ్ కప్ ట్రోఫీని అందించిన స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అనూహ్యంగా జట్టుకే దూరం కావడంపై తొలిసారి మనసులో మాట బయట పెట్టాడు. అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉన్నప్పటికీ అతడి స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను సెలెక్టర్లు టీ20 కెప్టెన్‌గా నియమించడం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల నుంచి సూర్యను పూర్తిగా తప్పించారు. ఈ నిర్ణయం తీసుకున్న కొన్ని నెలల తర్వాత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో జరిగిన ఇంటర్వ్యూలో సూర్యకుమార్ తన మనసులోని భావాలను పంచుకున్నాడు. జట్టు జాబితాలో తన పేరు లేకపోవడం చూసినప్పుడు తాను కేవలం నవ్వుకున్నానని చెప్పాడు. రాబోయే ఒలింపిక్స్ తో పాటు తర్వాతి టీ20 వరల్డ్ కప్ వరకు తనే కెప్టెన్‌గా ఉంటానని అనుకున్నట్లు సూర్య వ్యాఖ్యానించాడు. "జట్టు ప్రకటనలో నా పేరు కనిపించనప్పుడు ఒక్కసారిగా నవ్వాను. కెరీర్‌లో ఒత్తిడి వచ్చినప్పుడల్లా నేను రిలాక్స్‌గా ఉంటూ నవ్వుతూనే ముందుకు సాగాను. 2026 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత మరో రెండేళ్ల పాటు జట్టును ముందుకు తీసుకెళ్లగలనని, ఒలింపిక్స్ లో సారథ్యం వహిస్తానని భావించాను. అయితే సెలెక్టర్ల ఆలోచనలు వేరేలా ఉన్నాయి. భవిష్యత్తు కోసం వేరొకరు కెప్టెన్‌గా ఉంటే మంచిదని వారు భావిస్తే ఆ నిర్ణయాన్ని నేను గౌరవిస్తాను. మరొకరి నాయకత్వంలో జట్టు బాగా ఆడితే నాకు ఎలాంటి సమస్యా లేదు" అని సూర్యకుమార్ తెలిపాడు. తన తర్వాత కెప్టెన్ అయిన శ్రేయస్ అయ్యర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని, అతడు గొప్ప లీడర్ అని సూర్య కొనియాడాడు. అయితే సెలెక్టర్ల నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపరిచిందని తెలిపాడు. "రెండేళ్ల కాలంలో మేం ఒక్క ద్వైపాక్షిక సిరీస్ కూడా ఓడిపోలేదు. ఆసియా కప్, టీ20 వరల్డ్ కప్ టైటిళ్లు గెలిచాం. అంతా సవ్యంగా సాగుతున్న సమయంలో ఇలాంటి ఆకస్మిక మార్పు ఎందుకు జరిగిందో నాకు అర్థం కాలేదు. గెలవగానే ఇది ఎలా సాధ్యం అనే ప్రశ్న నా మనసులో మెదిలింది. దాదాపు నెలన్నర పాటు ఇంట్లోనే కూర్చుండిపోయాను. బంధువులు, స్నేహితులు వచ్చి ఓదార్చినా వారు వెళ్లిన తర్వాత ఒంటరిగా ఉన్నప్పుడు ఆ బాధ తెలిసేది" అని పేర్కొన్నాడు. జట్టు ఎంపిక ప్రకటనకు రెండు మూడు రోజుల ముందే సెలెక్టర్లు తనకు ఫోన్ చేసి 'ఇక వేరే మార్గంలో ముందుకెళ్లే సమయం వచ్చింది' అని చెప్పినట్లు సూర్యకుమార్ తెలిపాడు. "వారు అలా చెప్పినప్పుడు నేను ఏమాత్రం కోపగించుకోలేదు. జట్టు మంచి కోసం వారు ఒక నిర్ణయం తీసుకున్నారు. దాన్ని హుందాగా స్వీకరించాను. దేశం కోసం ఆడటానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. మీరు ఎప్పుడు పిలిచినా బరిలోకి దిగేందుకు నా బ్యాట్ సిద్ధంగా ఉంటుంది" అని సూర్యకుమార్ తెలిపాడు.

# బాబర్ ఆజామ్ చెత్త రికార్డ్..

పాకిస్థాన్ టెస్ట్ కెప్టెన్ బాబర్ ఆజామ్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ కాలం పాటు సెంచరీ చేయని బ్యాటర్‌గా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. పాకిస్థాన్ బ్యాటింగ్ కింగ్‌గా గుర్తింపు పొందిన బాబర్ ఆజామ్.. సెంచరీల నిరీక్షణలో బౌలర్లతో పోటీపడుతున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో బాబర్ ఆజామ్ దారుణంగా విఫలమైన సంగతి తెలిసిందే. 10 బంతుల్లో 8 పరుగులే చేసి జోష్ టంగ్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 110 పరుగులకే కుప్పకూలింది. బాబర్ ఆజామ్ 2023 నుంచి ఒక్క సెంచరీ చేయలేదు. ఈ మధ్య కాలంలో అతను 36 ఇన్నింగ్స్‌లు ఆడాడు. దాంతో 2023 నుంచి టెస్ట్‌ల్లో సెంచరీ చేయకుండా అత్యధిక ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో బాబర్ ఆజామ్ బౌలర్లతో పోటీపడుతున్నాడు. ఈ జాబితాలో మిచెల్ స్టార్క్(50), పాట్ కమిన్స్(47), మహమ్మద్ సిరాజ్(44), నాథన్ లయన్(41) వంటి ప్రముఖ బౌలర్లు బాబర్ ఆజామ్ కంటే ముందున్నారు. ప్రభాత్ జయసూర్య, తైజూల్ ఇస్లామ్‌తో కలిసి బాబర్ ఆజామ్ ఈ జాబితాలో ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. స్పెషలిస్ట్ బ్యాటర్ అయిన బాబర్ ఆజామ్.. బౌలర్లతో పోటీపడటంపై అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. పాకిస్థాన్ బ్యాటింగ్ కింగ్ బౌలర్లతో పోటీపడుతున్నాడని ఎగతాళి చేస్తున్నారు. పాకిస్థాన్ ఇన్నింగ్స్ అజాన్ అవైస్(102 బంతుల్లో 7 ఫోర్లతో 46), సౌద్ షకీల్(16) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(4/11) నాలుగు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్(2/27) రెండు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులకు ఆలౌటైంది. జోర్డాన్ కాక్స్(55), జేమీ స్మిత్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. గస్ అట్కిన్సన్(45), జోష్ టంగ్(30 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో మహమ్మద్ అబ్బాస్(4/73) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ అలీ(3/86) మూడు వికెట్లు పడగొట్టాడు. ఖుర్రమ్ షెహ్‌జాద్, అలీ ఉస్మాన్ తలో వికెట్ తీసారు. 180 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 81 పరుగులు చేసింది. ప్రస్తుతం ఇంగ్లండ్ 261 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్‌లోనూ పాకిస్థాన్‌కు ఘోర పరాజయం తప్పేలా లేదు.







# సౌతాఫ్రికాపై నమీబియా సంచలన విజయం!

ఓడలు బళ్ళు అవుతాయి, బళ్ళు ఓడలవుతాయి" అంటే ఇదేనేమో. వరల్డ్ బెస్ట్ క్రికెట్ టీమ్‌లో ఒకటైన సౌతాఫ్రికాకు బిగ్ షాక్ తగిలింది. పసికూన నమీబియా చేతిలో ఘోర పరాభావం ఎదురైంది. జింబాబ్వే, నమీబియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న ముక్కోణపు టీ20 సిరీస్‌లో సఫారీ టీమ్ శుభారంభం చేయలేకపోయింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించి నమీబియా 18 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. ఈ విజయంతో నమీబియా సరికొత్త చరిత్రను లిఖించింది. అంతర్జాతీయ టీ20ల్లో సౌతాఫ్రికాపై నమీబియాకు ఇది రెండో విజయం. గతేడాది జరిగిన ట్రై సిరీస్‌లోనూ నమీబియా 4 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. దాంతో సౌతాఫ్రికాను రెండు సార్లు ఓడించిన తొలి అసోసియేట్ టీమ్‌గా నమీబియా చరిత్రకెక్కింది. టీ20ల్లో సౌతాఫ్రికాను నెదర్లాండ్స్ ఒకసారి ఓడించింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2022లో ఆ జట్టు ఈ విజయం సాధించింది. మరే అసోసియేట్ టీమ్ సౌతాఫ్రికాను ఓడించలేదు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నమీబియా 20 ఓవర్లలో 9 వికెట్లకు 163 పరుగులు చేసింది. జాన్ ఫ్రైలింక్(38 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60) హాఫ్ సెంచరీతో రాణించగా.. లౌరెన్ స్టీన్‌కాంప్(29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41) దూకుడుగా ఆడాడు. సౌతాఫ్రికా బౌలర్లలో ప్రేనెలన్ సుబ్రాయెన్ మూడు వికెట్లు తీయగా.. డాన్ జాన్సెన్, బ్యోర్న్ ఫోర్టుయిన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. నోకాని మోకోయెనా, డెవాల్డ్ బ్రెవిస్ తలో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్లకు 145 పరుగులే చేసి ఓటమిపాలైంది. డెవాల్డ్ బ్రెవిస్(50 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 75) రాణించినా ఫలితం లేకపోయింది. చివరి ముగ్గురు బ్యాటర్లు డకౌట్‌గా వెనుదిరగడం సౌతాఫ్రికా కొంపముంచింది. అయితే ఈ ముక్కోణపు సిరీస్‌కు సౌతాఫ్రికా ప్రధాన ఆటగాళ్లంతా దూరంగా ఉన్నారు. ద్వితీయ శ్రేణి టీమ్‌తో సౌతాఫ్రికా ఈ సిరీస్ ఆడుతోంది. ఏది ఏమైనా.. సౌతాఫ్రికాపై నమీబియా విజయం హాట్‌టాపిక్‌గా మారింది.

# జర్మనీని చిత్తు చేసిన టీమిండియా

బెల్జియం, నెదర్లాండ్స్ సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 2026 ఎఫ్ఐహెచ్ మహిళల హాకీ వరల్డ్ కప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత మహిళల హాకీ జట్టుకు హాకీ ఇండియా 50 లక్షల రూపాయల భారీ నగదు పురస్కారాన్ని అనౌన్స్ చేసింది. ఆమ్‌స్టెల్‌వీన్ వేదికగా జరిగిన 5/6 క్లాసిఫికేషన్ మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 5 జట్టు జర్మనీని 3-1 తేడాతో ఓడించి భారత జట్టు ఐదో స్థానంలో నిలిచింది. 1974 లో జరిగిన ప్రారంభ ఎడిషన్‌లో నాల్గో స్థానం సాధించిన తర్వాత, గత 52 ఏళ్ల వరల్డ్ కప్ చరిత్రలో భారత మహిళల జట్టు నమోదు చేసిన అత్యుత్తమ ఫలితం ఇదే. టోర్నీ ఆద్యంతం కేవలం నెదర్లాండ్స్ చేతిలో మాత్రమే ఓడిన భారత్, బలమైన చైనా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లను డ్రాలతో నిలువరించి, సౌతాఫ్రికాను 6-1 తో చిత్తు చేసింది. ఈ ఘనతపై హాకీ ఇండియా ప్రెసిడెంట్ పద్మశ్రీ దిలీప్ టిర్కీ స్పందిస్తూ జట్టును కొనియాడాడు. "భారత మహిళల హాకీ చరిత్రలో ఇది నిజంగా ఒక అద్భుతమైన ఫలితం. 52 ఏళ్ల తర్వాత ప్రపంచకప్‌లో ఐదో స్థానాన్ని దక్కించుకోవడం జట్టు కఠిన శ్రమ, పోరాట పటిమకు నిదర్శనం. మా ప్రశంసలకు గుర్తుగా జట్టుకు 50 లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రకటిస్తున్నాను. ఇది రాబోయే టోర్నీల్లో మరింత ఉన్నత స్థాయికి చేరేందుకు ప్లేయర్లకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను" అని తెలిపాడు. హాకీ ఇండియా సెక్రటరీ జనరల్ భోలా నాథ్ సింగ్ కూడా మాట్లాడుతూ కెప్టెన్ సలీమా టెటే బృందం దేశం గర్వించేలా చేసిందని, ఆసియన్ గేమ్స్ కు ముందు




ఇది గొప్ప ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని పేర్కొన్నాడు. తొలి రెండు క్వార్టర్లలో ఇరు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా గోల్స్ నమోదు కాకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. భారత గోల్ కీపర్ బిచ్చు దేవి, డిఫెన్స్ విభాగం జర్మనీ పెనాల్టీ కార్నర్లను సమర్థవంతంగా అడ్డుకున్నాయి. అయితే హాఫ్ టైమ్ తర్వాత భారత జట్టు దూకుడు పెంచి, ఫలితాన్ని సాధించింది. 43వ నిమిషంలో ఇషికా చౌదరి రివర్స్ లిఫ్ట్ షాట్‌తో తొలి గోల్ సాధించి భారత్‌కు 1-0 ఆధిక్యం అందించింది. ఆ తర్వాత నిమిషంలోనే దక్కిన పెనాల్టీ కార్నర్‌ను నవ్‌నీత్ కౌర్ గోల్‌గా మార్చడంతో స్కోరు 2-0 తో డబులైంది. 47వ నిమిషంలో నవ్‌నీత్ కౌర్ మరోసారి అద్భుత ఫీల్డ్ గోల్ చేసి ఆధిక్యాన్ని 3-0 కి పెంచింది. 59వ నిమిషంలో జర్మనీ తరఫున లిన్ క్రింగ్స్ ఒక గోల్ సాధించి లోటును తగ్గించినప్పటికీ, భారత జట్టు పట్టు సడలించలేదు. వెటరన్ గోల్ కీపర్ సవితా పూనియా ఆఖరి క్వార్టర్‌లో కీలకమైన పెనాల్టీ కార్నర్‌ను నిలువరించి భారత్ విజయాన్ని ఖాయం చేసింది. చీఫ్ కోచ్ జోర్డ్ మారిజ్నే మార్గదర్శకత్వంలో భారత్ 3-1 తో మ్యాచ్‌ను ముగించి ప్రపంచ వేదికపై సరికొత్త చరిత్ర సృష్టించింది.

# ఆసియా క్రీడలకు నీరజ్ చోప్రా దూరం

**హైదరాబాద్ :** గాయం కారణంగా 2026 సీజన్‌లో మిగతా పోటీలకు భారత జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా దూరమయ్యాడు. శిక్షణ సమయంలో తన చీలమండకు గాయమైందని, దీంతో రాబోయే ఆసియా క్రీడలకూ దూరమవుతున్నానని శనివారం నీరజ్ ప్రకటించాడు. పూర్తిగా కోలుకుని, మరింత బలంగా తిరిగి రావడంపైనే తన దృష్టి ఉందని పేర్కొన్నాడు.






# ప్యారడైజ్ నుంచి యెష నాగుల కట్టమీద పాట విడుదల


నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను అందించారు. ఈ చిత్రం నుంచి రెండో సింగిల్‌గా మోస్ట్ పాపులర్ ఫోక్ సాంగ్ అయిన 'యెష నాగుల కట్ట మీద' పాటను డిజిటల్ వేదికగా విడుదల చేశారు. తెలంగాణ నేటివిటీని ప్రతిబింబించేలా సాగే ఈ జానపద గీతాన్ని సినిమాలో మరింత మాస్ వైబ్‌తో రీమిక్స్ వెర్షన్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ, ప్రజల నోళ్లలోనూ నానుతున్న ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన రాకింగ్ మాస్ బీట్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. 'దసరా' బ్లాక్‌బస్టర్ తర్వాత నానితో పాటు తెరపై ఈ పాటకు రాబోయే మాస్ స్టెప్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చుతున్నాయి. ఈ క్యాచీ సాంగ్‌కు కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, జంగి రెడ్డి మరియు సింగర్ ప్రభ తమ శక్తివంతమైన గాత్రంతో ప్రాణం పోశారు. ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# నాగార్జున వందో సినిమా కింగ్ 100 గ్లింప్స్ విడుదల

అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్టాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. 'కింగ్ 100'గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని 'కింగ్ 100' అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు. గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్థమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ప్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్-టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'నితమ్ ఒరు వానమ్' చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు.

# ఇరుముడి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమ్‌కు రెడీ




మాస్ మహారాజా రవితేజ హీరోగా, ప్రతిభావంతుడైన దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన హార్ట్ టచింగ్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి' . ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి రోజు నుంచే అద్భుతమైన పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. రవితేజ కెరీర్‌లోనే ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిన 'ఇరుముడి', భావోద్వేగాలతో కూడిన కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తూ ఘన విజయంతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. పాన్-ఇండియా స్థాయిలో విడుదలైన యశ్ 'టాక్సిక్' వంటి భారీ బ్జడెట్ చిత్రం బరిలోకి దిగినప్పటికీ, 'ఇరుముడి' క్రేజ్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. ఆ పోటీని సైతం తట్టుకుని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ హౌస్‌ఫుల్ బోర్డులతో స్టాం÷-రగ్ కలెక్షన్లను రాబడుతోంది. రవితేజ మార్క్ ఎనర్జీతో పాటు త్రినాథ్ పాత్రలో ఆయన పండించిన ఎమోషన్స్, శివ నిర్వాణ టేకింగ్, జీవీ ప్రకాశ్ సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. థియేటర్లలో ఇంకా కలెక్షన్ల సునామీ కొనసాగుతున్న తరుణంలోనే, ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారం బయటకు వచ్చింది. ÷ూజా సమాచారం ప్రకారం, ప్రముఖ దిగ్గజ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ చిత్ర డిజిటల్ రైట్స్‌ను భారీ ఫ్యాన్సీ ధరకు దక్కించుకుంది. థియేట్రికల్ రన్ ముగిసే సమయానికి, అంటే సెప్టెంబర్ 18 నుంచి 'ఇరుముడి' చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన నాలుగు వారాల విండో తర్వాత తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది.

--------------

# మహేంద్రగిరి వారాహి ట్రైలర్ విడుదల




టాలీవుడ్ నటుడు సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం చిత్రబృందం విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన గ్రామదేవత 'వారాహి మాత' నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందిన వారు గత 150 ఏళ్లుగా అనుమానాస్పద స్థితిలో వరుసగా మరణిస్తుండటం, ఇదంతా అమ్మవారి శాపం వల్లే జరుగుతోందనే నమ్మకం చుట్టూ ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఆ రహస్యాన్ని ఛేదించేందుకు హీరో సాహసించే తీరు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వారాహి మాతగా నటి ఐశ్వర్య రాజేష్ అలరించనుండగా, 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డ ఒక కీలక పాత్రలో ట్రైలర్‌లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇచ్చి అంచనాలను అమాంతం పెంచేశారు. వీరితో పాటు మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వారాహికి ఎదురెళ్లి ఈ శాపాన్ని తప్పిస్తాను' అంటున్నారు సుమంత్. మహేంద్రగిరి రాజ వంశస్థులకు వారాహి అమ్మవారి శాపం ఎలా తగిలింది? అందుకు కారణం ఏంటి? మరి అన్నట్లుగానే ఆ శాపం ఏంటో కథానాయకుడు కనుగొన్నాడా? శాప విమోచనకు ఏం చేశాడు? అన్నది తెలియాలంటే 'మహేంద్రగిరి వారాహి' చూడాల్సిందే. సుమంత్ హీరోగా దర్శకుడు సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మాళవికా నాయర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ సెప్టెంబరు 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ట్రైలర్ విడుదలైంది. ఆద్యంతం థ్రిల్ పంచేలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.


# బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్



ప్రస్తుతం సమంత తల్లికాబోతున్న ఆనందంలో ఉన్నారు. ఒకవైపు బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్.. మరోవైపు వ్యాయామం చేస్తూ అభిమానులతో ఫొటోలు పంచుకుంటున్నారు. తాజాగా ఇన్‌స్టా వేదికగా ఫ్యాన్స్‌తో ముచ్చటించారు. కొందరు తల్లులు ఆమెకు సలహాలు ఇవ్వగా.. మరికొందరు ఆమెతో వారి అనుభవాలు పంచుకున్నారు. బేబీ కోసం కావాల్సిన వస్తువులన్నీ కొన్నాను. వాటిని చూస్తుంటే కాస్త కంగారుగా ఉంది. అందుకే ప్రస్తుతానికి వాటిని ప్యాక్ చేసి ఆ బ్యాగ్‌ను ఒక లాప్‌టాప్ స్టాండ్‌గా వాడుతున్నానన్నారు. ప్రెగ్నెన్సీతో ఉన్నప్పటి నుంచి నాకు కలలు వస్తున్నాయి. మీకు కూడా వస్తున్నాయా అంటూ ప్రశ్నలు వేస్తున్నారు. నిజంగానే.. ఈ విచిత్రమైన కలల గోల ఏంటో అర్థం కావట్లేదు.

మరోవైపు11 కేజీలు పెరిగానన్నారు. కొత్తగా తల్లి అయిన తర్వాత చాలా మార్పులు వస్తాయట.

నేను ఆ క్షణాల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. పుట్టినవారికి పాలు పట్టడం, జోలపాడి నిద్రపోయేలా చేయడం.. ఈ పనులు ఫుల్ టైమ్ జాబ్‌లా మారిపోతాయి. అది చాలా అందమైన, గొప్ప అనుభూతి. జీవితాన్ని మార్చే అనుభవం. మాతృత్వం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. మాతృత్వం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఇప్పటి వరకు తెలియదు. నేను ఊహించలేదు కూడా. మంచి విషయాన్ని తెలిపారు. ధన్యవాదాలు అంటున్నారు. పుట్టబోయే బిడ్డకు ఏం పేరు పెడతారంటే ..ఓ పేరును ఎంచుకోవడం చాలా కష్టం.. దీనికి మీ అందరి సహాయం కావాలి. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చేదాక చాలా టెన్షన్‌గా ఉంటుంది. అయితే ఈ కొత్త దశను పూర్తిగా ఆస్వాదిస్తున్నానని సమంత ఆనందంగా చెప్పారు.



# టాక్సిక్ భారీ షాక్!

**'ధురంధర్ 2', 'పుష్ప 2' కంటే వెనుకబడిన 'టాక్సిక్'**



యశ్ నటించిన భారీ బడ్జెట్ గ్యాంగ్‌స్టర్ చిత్రం 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద రెండో రోజు భారీగా వెనకడుగు వేసింది. తొలి రోజు రూ.100 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకెళ్లిన ఈ సినిమా.. రెండో రోజు మాత్రం గణనీయంగా తగ్గింది. 'ధురంధర్ 2', 'పుష్ప 2', 'కేజీఎఫ్ 2' వంటి భారీ చిత్రాల రెండో రోజు వసూళ్ల స్థాయిని అందుకోలేకపోయింది.

ఆగస్టు 26న విడుదలైన 'టాక్సిక్' తొలి రోజు దేశీయంగా రూ.101.10 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. రెండో రోజు రూ.36.40 కోట్లకే పరిమితమైంది. తొలి రెండు రోజుల్లో దేశీయంగా రూ.137.50 కోట్ల నెట్, రూ.164.50 కోట్ల గ్రాస్ వసూలు చేసింది.విదేశాల్లో రెండో రోజు రూ.10 కోట్లు రాబట్టింది. దీంతో ఓవర్సీస్ గ్రాస్ రూ.26.25 కోట్లకు చేరింది. రెండు రోజుల ప్రపంచవ్యాప్త గ్రాస్ వసూళ్లు రూ.190.75 కోట్లుగా నమోదయ్యాయి.రెండో రోజు వసూళ్లలో హిందీ వెర్షన్ రూ.23 కోట్లు రాబట్టి ముందంజలో నిలిచింది. కన్నడ వెర్షన్ రూ.8.50 కోట్లు, తెలుగు వెర్షన్ రూ.3 కోట్లు వసూలు చేశాయి. తమిళంలో రూ.1.50 కోట్లు, మలయాళంలో రూ.40 లక్షలు వచ్చాయి.అయితే 'ధురంధర్ 2' రెండో రోజు రూ.80.72 కోట్లు, 'పుష్ప 2' రూ.93.80 కోట్లు, 'కేజీఎఫ్ 2' రూ.90.50 కోట్లు వసూలు చేశాయి. 'ఆర్ఆర్ఆర్' రెండో రోజు రూ.86.70 కోట్ల నెట్ సాధించింది. ఈ చిత్రాలతో పోలిస్తే 'టాక్సిక్' రెండో రోజు జోరు బాగా తగ్గింది.

# 'ప్రళయ్' గురించి లీకులిస్తున్న లోకబ్యూటీ

దక్షిణాది చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ కల్యాణి ప్రియదర్శన్ బాలీవుడ్ అరంగేట్రానికి సిద్ధమయ్యారు. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ -ప్రళయ్- చిత్రంతో హిందీ పరిశ్రమలో అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా కల్యాణి సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ.. ఈ మూవీ స్క్రిప్ట్ మొదటి పేజీ ఫొటోను షేర్ చేయడంతో ఈ లీకులు ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్‌గా మారాయి. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్రొడక్షన్ పనులు సాగుతున్నాయి. ముంబైలో షెడ్యూల్ చేస్తున్నారని సమాచారం. ఈ ఏడాది తన కుటుంబంతో కలిసి ఓనం పండుగను జరుపుకోలేకపోయానని కల్యాణి తెలిపారు. సాంప్రదాయ ఓనం -సద్య-తో పాటు పండుగ వేడుకలను మిస్ అవుతున్నా.. -ప్రళయ్- ప్రాజెక్ట్ కోసం పూర్తిగా దృష్టి సారించినట్లు కళ్యాణి పేర్కొన్నారు. పండుగ సంబరాలకు దూరమైనా.. కొత్త ప్రయాణం విషయంలో ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు కల్యాణి అభిమానులతో షేర్ చేసారు. ఈ సినిమా కథాంశం ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని సమాచారం. ఒక -డిస్టోపియన్- నేపథ్యంలో -జాంబీ అపోకలిప్స్- ఎలిమెంట్స్‌తో కూడిన ఎమోషనల్ సర్వైవల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రానుంది. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఒక వ్యక్తి చేసే పోరాటాన్ని, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ముంబైలో వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా దర్శకత్వం వహిస్తున్నారు. ఆయనకు ఇది దర్శకుడిగా తొలి సినిమా కావడం విశేషం



Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888